



విశాఖ జోరు

ఉందిలే మంచికాలం ముందు ముందునా...

- జిల్లాకు రానున్న రోజుల్లో భారీగా పరిశ్రమలు, ఐటీ సంస్థలు, పర్యాటక ప్రాజెక్టులు
- మూడు నెలల్లో టీసీఎస్ ప్రారంభం
- భవనాలు/భూముల అన్వేషణలో గూగుల్
- స్టీల్‌ప్లాంటుకు త్వరలో భారీ ప్యాకేజీ
- కైలాసగిరిపై త్వరలో గ్లాస్ బ్రిడ్జి
- బీచ్‌రోడ్డులో హెలికాప్టర్ మ్యూజియం
- సిరిపురంలో ఐటీ కాంప్లెక్స్
- రైల్వే జోన్ కార్యాలయానికి త్వరలో శంకుస్థాపన

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నం జిల్లాకు మంచి రోజులు వచ్చాయి. మాటల ప్రభుత్వం పోయి...చేతల ప్రభుత్వం వచ్చింది. ఆరు నెలల్లోనే ప్రజల ఆశలకు రెక్కలు తొడిగింది. యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభించే ప్రాజెక్టుల ఏర్పాటుకు ఒప్పందాలు చేసుకుంది. ఒకటి, రెండు కాదు... 2025లో అనేకం సాకారం కానున్నాయి.

విశాఖలో పెద్ద ఐటీ కంపెనీ లేదనే కొరతను తీర్చడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీస్ (టీసీఎస్)ను రప్పించారు. ఆ సంస్థ స్వల్పకాలంలో ఆపరేషన్లు ప్రారంభించేందుకు వీలుగా రుషికొండలో డల్లాస్ టెక్నాలజీస్ కార్యాలయాన్ని లీజుకు తీసుకుంది. మూడు నెలల్లో అది కళకళలాడనుంది. అలాగే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గూగుల్ విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెంటర్ ఏర్పాటుకు అంగీకరించింది. వారి ప్రతినిధులు నగరంలో పర్యటించి భూములు, భవనాలు పరిశీలించారు. ఇది కూడా త్వరలోనే రానున్నది. విశాఖ గ్లోబల్ ఐటీ హబ్‌గా మారడానికి ఈ రెండూ దోహదపడతాయి.



హెలికాప్టర్ మ్యూజియం పనులు



టీసీఎస్ భవనం



కైలాసగిరిపై గ్లాస్ బ్రిడ్జి నిర్మాణ పనులు

స్టీల్‌ప్లాంటుకు మంచి రోజులు

విశాఖపట్నం స్టీల్‌ప్లాంటుకు కేంద్రం భారీ ప్యాకేజీని ఇవ్వడానికి రంగం సిద్ధం చేస్తోంది. ఇది ఉద్యోగులు ఊహించని ... మిగతా 10వ పేజీలో

న్యూ ఇయర్ జోష్

నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్న నగరవాసులు

- హోటళ్లలో ప్రత్యేక ఈవెంట్లు
- అపార్టుమెంట్లు, గ్రూప్ హౌస్‌లలో సందడి
- కిక్కిరిసిన బీచ్ రోడ్డు



బీచ్‌రోడ్డులో న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ యువత హుషారు



విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి):

న్యూ ఇయర్ వేడుకలను నగర వాసులు ఘనంగా జరుపుకున్నారు. హోటళ్లలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఈవెంట్లలో పాల్గొని ఎంజాయ్ చేశారు. పోర్టు స్టేడియం (విశ్వనాథ స్పోర్ట్స్ క్లబ్)లో సింగర్ శ్రీరామచంద్ర తన పాటలతో యువతను ఉర్రూతలూగించారు.



డ్యాన్స్ హంగామా

ఆక్సిజన్ టవర్స్‌లో మహిళల కోలాహలం

రాడిసన్ బ్లూ హోటల్‌లో కారుణ్య లైవ్ మ్యూజికల్ ప్రోగ్రామ్, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బాలీవుడ్ డీజే అలరించాయి. అలాగే నోవాటెల్, ఫోర్ పాయింట్స్ పార్క్ వంటి ప్రముఖ హోటళలలల్లో ఈవెంట్లు నిర్వహించారు. అలాగే, ఆఫీసర్స్ క్లబ్, వాల్తేర్ క్లబ్, సెంచురీ క్లబ్‌లల్లోనూ ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. నగర పరిధిలోని అపార్టుమెంట్లు, గ్రూప్ హౌస్‌లు సందడిగా మారాయి. అర్ధరాత్రి తరువాత కేకులు కట్ చేసి కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. ఆర్కే బీచ్‌రోడ్డుకు నగర పరిధిలోని అనేక ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. కొత్త ఏడాది ప్రారంభమయ్యేంత వరకు స్నేహితులతో సరదాగా గడిపి... సరిగ్గా 12 గంటలు కాగానే కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనేకచోట్ల బాణసంచా కాల్చి నూతన సంవత్సరానికి గ్రాండ్‌గా స్వాగతం పలికారు.



సెంచురీ క్లబ్‌లో సాంస్కృతిక కార్యక్రమం

జిల్లా అభివృద్ధి వేగవంతం

- ఏటా 15 శాతం వృద్ధి లక్ష్యం
- వచ్చే ఏడాది టీసీఎస్, గూగుల్ వంటి సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు
- ఐటీతో పాటు మరిన్ని పరిశ్రమలు రాక
- వందలాది మందికి ఉద్యోగ అవకాశాలు
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- ఆంధ్రజ్యోతితో కలెక్టర్ హరేంధిర ప్రసాద్



విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి):

కొత్త ఏడాదిలో జిల్లాను అభివృద్ధి బాటలో పరుగులు పెట్టించే దిశగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్టు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఆయన మంగళవారం 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడుతూ జిల్లాలో పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే అనేక కంపెనీలు ముందుకువచ్చాయని, ప్రభుత్వంతో ఒప్పందాలు కూడా పూర్తయ్యాయన్నారు. గూగుల్, టీసీఎస్ వంటి కంపెనీలు తమ కార్యకలాపాలను వచ్చే సంవత్సరం ప్రారంభించేలా చర్యలు చేపడతామన్నారు. ఐటీ కంపెనీలతో పాటు కొత్తగా అనేక పరిశ్రమలు ఏర్పాటు కాబోతున్నాయని, వాటి ద్వారా వందలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ 2047కు అనుగుణంగా జిల్లా అభివృద్ధి ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. ఏటా 15 శాతం వృద్ధి సాధించేలా లక్ష్యాన్ని పెట్టుకున్నామని, తద్వారా 2029 నాటికి జిల్లా సమగ్రాభివృద్ధి సాధించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తామన్నారు. అభివృద్ధితోపాటు శాంతి,భద్రతలకు పెద్దపీట వేస్తున్నామని వివరించారు. భూ ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించడంతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. పది, ఇంటర్‌లో మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ ఏడాది కేన్సర్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్ జరుగుతోందని, నాన్ కమ్యూనికబుల్ డిసీజ్‌లు ప్రబలకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మలేరియా, డెంగ్యూ నియంత్రణపై ప్రత్యేకంగా ... మిగతా 10వ పేజీలో

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం

- నేటి నుంచి అమలు
- జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్
- విక్రయించినా, వినియోగించినా వ్యాపారులకు జరిమానా
- పదిహేను రోజుల తర్వాత వినియోగదారులకు కూడా...
- నగరాన్ని సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ రహితంగా మార్చడమే లక్ష్యం



విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి):

విశాఖను సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ రహిత నగరంగా తయారుచేయాలని కొత్త సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్నట్టు జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్ తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రస్తుతం రోజుకు 15 టన్నుల సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగం జరుగుతోందన్నారు. దీనివల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. అందువల్ల బుధవారం నుంచి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిస్తున్నామన్నారు. ప్రతి దుకాణం వద్ద ఒక క్యూఆర్ కోడ్ స్టిక్కర్ అతికిస్తామన్నారు. ఆ కోడ్‌ను స్కాన్ చేయగానే సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వల్ల నష్టాలు, ప్రత్యామ్నాయమైన బయోడీగ్రేడబుల్ ప్లాస్టిక్ అందుబాటులో ఉండే ప్రాంతాల సమాచారం లభిస్తుందన్నారు. సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ విక్రయించినా, వినియోగదారులకు అందజేసినా జరిమానా విధిస్తామన్నారు. దీనికోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామన్నారు. వీధి వ్యాపారులు ... మిగతా 10వ పేజీలో

ఏయూ వీసీ ఎంపికకు కసరత్తు



సెర్చ్ కమిటీకి నామినీ పేరును సిఫారసు చేసిన వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి):

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ నియామకం దిశగా అడుగు ముందుకు పడింది. వర్సిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మంగళవారం సమావేశమై సెర్చ్ కమిటీకి నామినీ పేరును ఖరారు చేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఏయూకు ఇన్‌చార్జి వీసీని నియమించింది. పూర్తిస్థాయి వీసీ నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులను స్వీకరించింది. ఈ దరఖాస్తులను వడపోసి వీసీని ఎంపిక చేసేందుకు సెర్చ్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంది. అందుకు ఉన్నత విద్యా శాఖ సిద్ధమైంది. అయితే, ఉన్నత విద్యా మండలికి ఇప్పటివరకూ చైర్మన్ లేకపోవడంతో జాప్యం చోటుచేసుకుంది. తాజాగా ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాధ్యతలు స్వీకరించడంతో సెర్చ్ కమిటీ ఏర్పాటు ప్రక్రియ మొదలైంది. ఈ మేరకు మంగళవారం ఉదయం 11.20 గంటలకు ఏయూ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. మొత్తం 12 మంది ... మిగతా 10వ పేజీలో

విశాఖ రేంజ్‌లో ఏడుగురు సీఐలకు డీఎస్పీలుగా పదోన్నతి?

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి):

డీఎస్పీలుగా పదోన్నతికి అర్హులైన సీఐల జాబితాను అధికారులు మంగళవారం రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ద్వారకా తిరుమల రావుకు పంపించారు. ఆయన ఆమోదించి త్వరలో ఉత్తర్వులు జారీచేసే అవకాశం ఉంది. అధికారులు తయారుచేసిన సీనియారిటీ జాబితాలో విశాఖ రేంజ్ పరిధిలో సీఐలుగా పనిచేస్తున్న 1995 బ్యాచ్‌కు చెందిన పీవీవీ నరసింహరావు, వి.బాబ్జీరావు, ఎస్.ఆదం, ఆర్.నీలయ్య, జి.వెంకటరమణ, వి.చంద్రశేఖర్. టి.సీతారాం, ఎం.బుచ్చిరాజు, ఎస్.కాంతారావు పేర్లు ఉన్నాయి. వీరికి అడ్‌హాక్ పదోన్నతి లభించనుంది. వీరంతా 2009లో సీఐలుగా పదోన్నతి పొందారు. డీఎస్పీ పదోన్నతి కోసం సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్నారు.

నియోజకవర్గంలో లక్ష సభ్యత్వాలు లక్ష్యం : ఎమ్మెల్యే గంటా

భీమునిపట్నం (రూరల్) డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి) : భీమిలి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ లక్ష సభ్యత్వాలను అధిగమించి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొందాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం విశాఖ నగరంలోని తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో భీమిలిలో గల మండలాల్లోని నాయకులతో చర్చించారు. ఇప్పటి వరకూ 80 వేల సభ్యత్వాలతో ఉత్తరాంధ్రలో భీమిలి అగ్రస్థానంలో ఉందన్నారు. సమావేశంలో భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలతో పాటు ఈ నియోజకవర్గం పరిధిలో ఉన్న 1 నుంచి 8 వార్డులు 14, 15, 45, 89, 98 వార్డులకు చెందిన నాయకులు పాల్గొన్నారు.





టీడీపీ నేతలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆదర్శ గ్రామంగా ముచ్చర్ల

ఆనందపురం : ముచ్చర్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలంలోని గిడిజాల, ముచ్చర్ల పంచాయతీలో ఆయన పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ నూరుశాతం టీడీపీ సభ్యత్వాలు సాధించిన ముచ్చర్ల గ్రామ ప్రజలను ఆయన అభినందిస్తూ గ్రామస్థులు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ జానకి, జి.సుభాశ్‌చంద్రబోస్, నాయకులు బీఆర్‌బీ నాయుడు, జి.స్వామినాయుడు, టి. అప్పారావు, అప్పలరాము తదితరులు పాల్గొన్నారు.





'ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నాం'

భీమునిపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్న ఎస్సీ వర్గీకరణను తాము వ్యతిరేకిస్తున్నామని మాల మేధావుల వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఎస్‌ఏడీ పాల్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్‌ను తాము తిరస్కరిస్తున్నామన్నారు. మాల మహానాడు వ్యవస్థాపక కార్యదర్శి గోపాలరావు మాట్లాడుతూ కూటమిఅధికారంలోకి రాగానే 16,500 ఉద్యోగాల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఎస్సీ వర్గీకరణ పేరుతో వాయిదా వేయడం దారుణమన్నారు.

ముగిసిన దుర్గాలమ్మ ఆలయ వార్షికోత్సవాలు

కొమ్మాది, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చంద్రంపాలెం దుర్గాలమ్మ ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న వార్షికోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తి గీతాల ఆలాపాన, భజన చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పిళ్లా సూరిబాబు,కార్యదర్శి నాగోతితాతారావు, పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడు, చంద్రంపాలెం గ్రామస్థులు పాల్గొన్నారు.

'అవగాహన లోపంతో యువత పెడతోవ'

ఎండాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : అవగాహన లోపంతో యువత పక్కదారి పడుతోందని, అవగాహన కార్యక్రమాలతోనే ప్రజల్లో మార్పు అనేది సాధ్యపడుతుందని జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ, జిల్లా జడ్జి ఎం.వెంకటశేషమ్మ అభిప్రాయపడ్డారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 'లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ ఆన్ ఎన్డీపీఎస్' అంశంపై పీఎంపాలెం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీపీ అప్పలరాజు, సీఐ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అప్పన్నను దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి



సింహాచలం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : వరాహ లక్ష్మీనృసింహస్వామిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జేఆర్ నటరాజ్ దంపతులు మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అధికారులు న్యాయమూర్తికి అధికార లాంఛనాలతో ఆహ్వానం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న న్యాయమూర్తి గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో కుంకుమ పూజలు చేసిన తరువాత పండితులు చతుర్వేదాశీర్వచనాలు ఈయగా అధికారులు శాలువతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు.









ఆత్మవిశ్వాసంలో అంధత్వాన్ని జయించవచ్చు

సాగర్‌నగర్, డిసెంబరు31 (ఆంధ్రజ్యోతి) : ఆత్మవిశ్వాసం, మనోధైర్యం,కృషి, పట్టుదలతో విద్యను అభ్యసిస్తే అంధత్వాన్ని జయించవచ్చని ఏపీ స్టేట్ లీగల్ అథారిటీ మెంబర్ సెక్రటరీ ఎం. బబిత అన్నారు. మంగళవారం సాగర్‌నగర్ బీచ్‌రోడ్డులో ఉన్న అంధబాలికల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా దశ నుంచే క్రమశిక్షణ అలవరచుకొని క్రమబద్ధంగా అభ్యసించాలన్నారు. ఎం.వెంకటశేషమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ నిషేధంపై వ్యాపారులకు అవగాహన

విశాలాక్షినగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 9వ వార్డు పరిధిలోని జోడుగుళ్లపాలెం ప్రాంతంలోని పలు వ్యాపారస్థులకు జోన్-2 అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ (ఏఎంవోహెచ్) ఎస్.కిషోర్ సమక్షంలో నోటీసులను మంగళవారం అందజేశారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి నగరంలో 120 మైక్రాన్ తక్కువగా ఉన్న ప్లాస్టిక్‌ని నిషేధించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిన్నాజీరావు తదితరులు పాల్గొన్నారు.





సీఎస్‌కు అభినందనలు



సీఎస్‌కు పూలమొక్క ఇస్తున్న శ్రీనివాసరావు

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్‌ను ఏపీ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మధురవాడ జోన్ ఈఈ పోలాకి శ్రీనివాసరావు మంగళవారం అభినందించారు. గతంలో విద్యుత్ శాఖలో పనిచేసినపుడు ఉద్యోగుల సంక్షేమానికి మంచి నిర్ణయాలు తీసుకున్నారని, ప్రభుత్వాన్ని ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు.

'ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలి'

సాగర్‌నగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నిర్మూలనకు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఏఎంఓహెచ్ కిశోర్ కోరారు. సాగర్‌నగర్, రుషికొండ రిసార్టులు, దుకాణాలకు మంగళవారం నోటీసులు ఇచ్చారు. పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు, చెంచాలు, ఫోర్క్స్, స్ట్రాస్ ప్లేట్లు, కప్పులు, పార్సిల్స్ కవర్లు బుధవారం నుంచి అమ్మినా, వినియోగించినా కఠిన చర్యలుంటాయన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, జగదీష్ పాల్గొన్నారు.

'నదుల అనుసంధానంతో రాష్ట్రానికి మేలు'

భీమునిపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నదుల అనుసంధానంతో రాష్ట్రానికి మేలు చేకూరుతుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ అధునాతన సాంకేతికతను వినియోగించుకుని రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. గోదావరి నుంచి రాయలసీమ బనకచర్ల వరకు నదుల అనుసంధానం మంచి ఆలోచన అన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి రోడ్లు వేస్తూ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, విద్యా వ్యవస్థ బలోపేతానికి మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

'ఆత్మహత్య కారకులను అరెస్టు చేయాలి'

భీమునిపట్నం (రూరల్) డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నగరపాలెంలో బొట్ట శ్రీనివాసరావు ఆత్మహత్యకు ప్రేరేపించిన వ్యక్తులను అరెస్టు చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. నాలుగు రోజుల కిందట శ్రీనివాసరావు చనిపోయిన సమయంలో గ్రామస్థులు ఆందోళన చేయడంతో పోలీసులు నిందితులపై చర్యలు తీసుకుంటామని చెప్పారని, ఇప్పటి వరకూ చర్యలు తీసుకోలేదన్నారు. ఈ సందర్భంగా పోలీసుల తీరును నిరసిస్తూ మౌన ప్రదర్శన నిర్వహించారు.ఆర్ఎస్ఎన్ మూర్తి ఎస్.అప్పలనాయుడు, సురేష్, రాంబాబు, సురేష్, వెంకటరావు, రామారావు, కోరాడ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

- **బచ్చలమల్లి:** సంగం, రమాదేవి, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), తాతా (తగరపువలస)
- **విడుదల-2:** శ్రీకన్య, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని(గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **యుఐ:** శారద, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక)
- **ముఫాసా:** జగదాంబ, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), నటరాజ్-2 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **పుష్ప-2:** మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 17, వంకాయలు(తెలుపు) 34, వంకాయలు (నలుపు) 44, బెండకాయలు 46, పచ్చిమిర్చి 34, కాకరకాయలు 46, బీరకాయలు 52, ఆనపకాయ 18, కాలీఫ్లవర్ 14, క్యాబేజి 18, క్యారెట్ 50 దొండకాయలు 50, బంగాళ దుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 100, అల్లం (పాతది)50, బరబాటి 42, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 36 దోస కాయలు 30, వెల్లుల్లి (పెద్దవి) 280, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 58, పొటల్స్ 60, కీర దోస 30, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 44, చిలగడ దుంపలు 38, కంద 60, దేముడు చిక్కుడు 50, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	570
విజయనగరం	574
శ్రీకాకుళం	574

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	95
లైవ్ ధర	115
విత్ స్కిన్	200
స్కిన్‌లెస్	210

పంచ గ్రామాల సమస్య పరిష్కారానికి చర్యలు

» ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

సింహాచలం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): పంచగ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేదిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 98వ వార్డు ఎస్సీకాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ప్రారంభించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ప్రతిఎన్నికల్లో పంచగ్రామాల భూసమస్య ప్రధానాంశంగా ఉం టోందని, మళ్లీ ఎన్నికల్లో ఈ సమస్య రాదన్నారు. ఇదే అంశంపై శాసనసభలో కూడా చర్చించామన్నారు. దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈఅంశాన్ని పరిష్కరించేందుకు అధికారులతో ఇప్పటికే చర్చించి సమగ్ర నివేదికను సిద్ధం చేశారన్నారు. త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్‌టీఎస్ రోడ్డు నిర్మాణం లో స్థలం కోల్పోయిన వారందరిని టీడీఆర్‌లు ఇప్పించే బాధత్య తీసుకుంటున్నట్టు చెప్పారు. గతంలో భీమిలి నియోజకవర్గంలో తెదేపాకు 16 వేల సభ్యత్వాలు ఉండగా ఈ ఏడాది లక్ష సభ్యత్వా లు లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నట్టు చెప్పారు. దానిలో భాగంగా ఇప్పటివరకు 82 వేల మంది సభ్యత్వాలు తీసుకున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 13 లక్షల కోట్ల అప్పులు మిగిల్చినప్పటికీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుతూనే మరొకవైపు ప్రతినెలా ఒకటోతేదీనే లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. పింఛన్ల పంపిణీలో కార్పొరేటర్ పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, పట్నాల ధర్మరాజు, సిరిపురపు సురేష్,



వృద్ధురాలికి పింఛన్ మొత్తం అందిస్తున్న ఎమ్మెల్యే గంటా

మేకా కాసుగోపాల్, అవినాష్, పైడిరాజు, గండ్రెడ్డి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

చిట్టివలసలో పింఛన్ల పంపిణీ

తగరపువలస: చిట్టివలస గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం పింఛన్ల పంపిణీ చేపట్టారు. గతంలో అనుసరించిన విధానానికి భిన్నంగా భార్య లేదా భర్తలో ఎవరో ఒకరు చనిపోతే జీవించి ఉన్న వారికి పింఛను అందజేశారు. గతంలో ఒంటరి మహిళలు, చేనేత కార్మికులకు పింఛన్లు అందించేలా నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా స్పౌజ్ పింఛన్ల విధానాన్ని ప్రవేశపెట్టడం అభినందనీయమని టీడీపీ కార్యదర్శి పిట్ట సురేష్ పేర్కొన్నారు. నవంబరులో చనిపోయిన వారి కుటుంబాలకు కూడా ఈ పింఛన్లు అందించడం విశేషం. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ నాగేంద్ర, వెల్ఫేర్ కార్యదర్శి గురునాథ్, టీడీపీ నాయకులు టి.సూర్యప్రకాష్ ఎం.వరలక్ష్మి, సీపీఐ నాయకులు మోర అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



గంటాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

గంటాకు నేతల నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాఖపట్నం: భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు మంగళవారం పలువురు టీడీపీ, జనసేన నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్, గృహనిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, బల్ల శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, బొండా జగన్, జనసేన భీమిలి ఇన్‌చార్జి పంచకర్ల సందీప్, శాఖరి శ్రీనివాస్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాథమిక పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు!

» ఉపాధ్యాయులు మత ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు



పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు చేస్తున్న ఉపాధ్యాయులు

ఆనందపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులే క్రైస్తవ మత బోధన చేస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపాయి. మండలంలోని భీమన్నదొరపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులంతా క్రైస్తవులు. వీరంతా క్రిస్మస్ ముందునుంచీ పిల్లలతో బైబిల్ సూక్తులు చదివించి హిందూమతానికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేశారు. అంతేకాదు ఏసు ఒక్కడే దేముడని చెప్పడంతో పాటు వారితో ఏసు గీతాలు పాడించడం, నాటకాలు వేయించి, వారి తల్లిదండ్రులను క్రైస్తవ మతంలో చేరాలని ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ క్రమంలో చిన్నారులు తల్లిదండ్రులకు చెప్పడంతో చర్చనీయంగా మారింది. దీంతో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడంపై ఉపాధ్యాయులను నిలదీశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

ఎన్‌సీసీ, ఆర్ఎస్‌బీలతో గీతం అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

సాగర్‌నగర్, డిసెంబరు31(ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ దళాల్లో పనిచేస్తున్న, విశ్రాంత సిబ్బందికి గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ద్వారా అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్‌గ్రాడ్యుయేట్ మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రత్యేక శిక్షణ అందించడానికి వీలుగా ఎన్‌సీసీ డైరెక్టరేట్, పశ్చిమబెంగాల్‌కు చెందిన రాజ్యసైనిక్‌బోర్డు(ఆర్ఎస్‌బీ) అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.గీతం ఇన్‌చార్జీ వీసీ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణిపప్పు సమక్షంలో మంగళవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ఎన్‌సీసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కల్నల్ సమీర్‌శర్మ ,ఆర్ఎస్‌బీ కార్యదర్శి కల్నల్ పార్థప్రతిమ్ బారిక్ ఒప్పందాలను మార్చుకున్నారు.

'బీచ్‌రోడ్డు పరిధిలోని గ్రామాలను జోన్ 2 లో చేర్చాలి'



ఆర్ఐకు వినతిపత్రం అందిస్తున్న బీచ్‌రోడ్డు గ్రామాల వాసులు

భీమునిపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నగరం నుంచి భీమిలి బీచ్‌రోడ్డు మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి ప్రతిపాదించిన 70 మీటర్ల రహదారి నిర్మాణ ప్రతిపాదనను ప్రభుత్వం పునరాలోచించాలని పలువురు కోరారు. ఈ మేరకు మండలంలోని నిడిగట్టు వార్డు సచివాలయంలో మంగళవారం జరిగిన నేరేళ్లవలస గ్రామ రెవెన్యూ సదస్సులో ఆర్ఐ మల్లేశ్వరరావు కు వినతిపత్రం ఇచ్చారు. నేరెళ్లవలస సర్వే నంబర్లు 20, 24, 25, 26, 27, 29, 30లో గల వుడా అప్రూవ్డ్ లే అవుట్ లో ప్లాట్‌లు కొనుగోలు చేసి ఎల్ఆర్ఎస్‌లు కట్టామన్నారు. ఈ రహదారిని ఎంపీ విజయసాయిరెడ్డి కొనుగోలు చేసిన భూములను ఆనుకుని 70 మీటర్ల రహదారిని ప్రతిపాదించారన్నారు. ఆరోపించారు. దీనివల్ల సామాన్యులు ప్లాట్‌లును నష్టపోతున్నారన్నారు. రహదారి ప్రతిపాదనతో జీవీఎంసీ విలీనమైన చేపలుప్పాడ, నిడిగట్టు, జెవి అగ్రహారం, కె.నగరపాలెం, కాపులుప్పాడ ప్రాంతాలను సీఆర్‌జడ్ జోన్ 3 లో చేర్చారని, దీనివల్ల నో డెవలప్‌మెంట్ ఏరియాలో ఉన్నాయన్నారు. ఈ రహదారిని ఆనుకుని అభివృద్ధి జరగాలంటే జోన్ 2లోకి మార్చాలని కోరారు. గతంలో పనిచేసిన తహసీల్దార్ నేరేళ్లవలసలో భూ రికార్డులు ట్యాంపరింగ్ చేశారని, దానిపై దర్యాప్తు చేయాలన్నారు.

రూ.185.21 కోట్లతో నగరాభివృద్ధి: మేయర్



మాట్లాడుతున్న మేయర్ హరికుమారి, డిప్యూటీ మేయర్లు

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధిలో గత ఏడాది రూ.185.21 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినట్టు మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. జీవీఎంసీ వార్షిక ప్రగతిని మంగళవారం ఆమె వివరించారు. ఏడాదిలో రూ.185. 21 కోట్ల అంచనా వ్యయంతో 813 పనులు ప్రారంభించగా, రూ.18.19 కోట్లు విలువైన 197 పనులను పూర్తి చేశామన్నారు. రూ.131.84 కోట్ల అంచనాతో 22 ప్రధానరహదారుల నిర్మాణానికి టెండర్లు పిలవగా 13 పూర్తయ్యాయన్నారు. 69 రోడ్లపై 2,771 పాట్‌హోల్స్‌ను రూ.5.28 కోట్లతో మరమ్మతులు చేశామన్నారు. రూ.36.33 కోట్లతో ఐదు స్టేడియంలు, రూ.10.53 కోట్లతో శ్మశానవాటికల మరమ్మతులు, రూ.136.54 కోట్లతో నీటి సరఫరా విభాగంలో పనులు జరుగుతున్నాయన్నారు. ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో ఏడీబీ నుంచి రూ.447.62 కోట్లతోనిరంతర నీటిసరఫరా పథకం పనులు 71 శాతం పూర్తిచేశామన్నారు. అమృత్ పథకం కింద రూ.356.42 కోట్లతో 27 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 1,16,400 వీధికుక్కలకు స్టెరిలైజ్ చేశామని, మరో 12,363 కుక్కలకు చేయాల్సి ఉందన్నారు. దోమల నియంత్రణకు డ్రై డే, ఫాగింగ్ చేపడుతున్నామన్నారు. టిడ్కోలో 24,192 లబ్ధిదారులను ఎంపిక చేశామని, 2,496 ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, 1940 మందికి అప్పగించామన్నారు. 15 మాస్టర్‌ప్లాన్ రోడ్ల నిర్మాణం జరుగుతోందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.470 కోట్ల ఆస్తిపన్ను లక్ష్యం పెట్టుకుని రూ.283.59 కోట్లు వసూలు చేశామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 5,025 ఫిర్యాదులందగా 4,482 పరిష్కరించామన్నారు. 2025లో సమ్మర్‌క్యాంప్ నిర్వహిస్తానన్నారు. పారిశుధ్య నిర్వహణ, పీఎం స్వనిధి పురస్కారం, పర్యావరణ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో ఉత్తమ నగరంగా అవార్డులు లభించాయన్నారు. కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సమావేశంలో కమిషనర్ పి.సంపత్ కుమార్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్ పాల్గొన్నారు.

అప్పన్న ఆలయంలో ప్రారంభమైన పగల్‌పత్తు ఉత్సవాలు



బేడా మండపంలో తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

సింహాచలం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో పగల్‌పత్తు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని బంగారు తొళ్ళక్కంలో అధిష్ఠింపజేశారు. అనంతరం బేడామండప తిరువీధి జరిపారు. అష్టదిక్పాలకులకు ప్రత్యేక పూజలు చేసి నీరాజనాలు సమర్పించారు. మంగళవారం గోదాదేవికి భక్తిప్రపత్తులతో నీరాజనాలు అర్పించారు. తిరుప్పావైలోని నాయగనాయ(15వ) పాశురాన్ని విన్నపాలు చేశారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని విజయవంతం చేసేలా ఏర్పాట్లు చేయాలని ఈవో వేంద్ర త్రినాథరావు అధికారులను ఆదేశించారు. ఉత్తర రాజగోపురం వద్ద స్టేజ్ ఏర్పాటు, క్యూల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు పోలీసులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. వో వెంట ప్రధానార్చకులు ఐవీ రమణాచార్యులు, శ్రీనివాసరాజు, రాంబాబు, పాల్గొన్నారు.

పద్మనాభంలో ఘనంగా విద్య, వైజ్ఞానిక ప్రదర్శన



ప్రదర్శనను తిలకిస్తున్న ఎంపీపీ రాంబాబు, తదితరులు

పద్మనాభం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పద్మనాభంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ కె.రాంబాబు నిర్వహించారు. రెడ్డిపల్లి, విజయానందపురం, బీఆర్ తాళ్లవలస, రేవిడి, పాండ్రంగి, పద్మనాభం, మద్ది, అనంతవరం, గంధవరం జెడ్పీ పాఠశాలలతో పాటు కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలకు చెందిన విద్యార్థులు పలు రకాల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. ప్రదర్శనలో బృంద విభాగంలో మద్ది జెడ్పీ పాఠశాల, వ్యక్తిగత విభాగంలో పాండ్రంగి జెడ్పీ పాఠశాల, ఉపాధ్యాయ విభాగంలో కేజీబీవీ పాఠశాల, ప్రథమ బహుమతులను కైవశం చేసుకోగా, పద్మనాభం, అనంతవరం జెడ్పీ పాఠశాలలు ద్వితీయ బహుమతులను పొందారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-1 రమణ, ఎంఈఓ-2 బాబూలాల్, ప్రధానోపాధ్యాయులు బాలామణి, సన్యాసిరావు, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మి, సర్పంచ్ పాప, విద్యాకమిటీ వైస్ చైర్మన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తే చర్య

మాధవధార/సీతమ్మధార,డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ నియంత్రణపై మంగళవారం గ్రేటరు 50వ వార్డులో జీవీఎంసీ సిబ్బంది అవగాహన కల్పించారు. ప్రతి దుకాణానికి వెళ్లి నాణ్యత లేని పాలిథిన్ కవర్ల వినియోగాన్ని గుర్తించి యజమానులకు నోటీసులిచ్చారు. ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ కవర్లను అసలు వినియోగించవద్దని సిబ్బంది స్పష్టం చేశారు. ప్లాస్టిక్ సంచులు వినియోగిస్తే చర్యలు తప్పవని శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ వ్యాపారులను హెచ్చరించారు. సీతమ్మధారలోని హోకర్స్ జోన్‌లో ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ వ్యర్థాలు వినియోగిస్తున్నవారికి నోటీసులు జారీ చేశారు. బుధవారం నుంచి ప్లాస్టిక్ సంచులు వ్యాపారుల వద్ద కనిపించరాదన్నారు.

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు



సెంచూరియన్ క్లబ్‌లో నూతన సంవత్సర స్వాగత వేడుకలో యువత సందడి

మహారాణిపేట, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 2024కు వీడ్కోలు, 2025 సంవత్సరానికి స్వాగతం చెబుతూ మంగళవారం రాత్రి నగరంలో సందడి చేశారు. సాగర తీరంలోని ఐటీపీ సెంచూరియన్ క్లబ్‌లో సంబరాలు అంబరాన్ని తాకాయి. ప్రముఖ యాంకర్ అంకితా వ్యాఖ్యాతగా, ప్రముఖ సింగర్ దీప్తు కుర్రకారుకు హుషారెక్కించే పాటలు పాడారు. డీజే శబ్దం హోరులో అందరూ నృత్యం చేశారు. ముఖ్య అతిథిగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. జీవీఎంసీ జోన్-4 జోనల్ కమిషనర్ మల్లయ్యనాయుడును గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సమాఖ్య జిల్లా నాయకులు గణేష్ కుమార్ తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



శుభకామనలకు సిద్ధం: ఆత్మీయులు, అధికార, అనధికారులు, ప్రజాప్రతినిధులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ముఖ్య కూడళ్లలో పుష్పగుచ్ఛాలు, పండ్లు, మిఠాయిలు, కేకులతో స్టాళ్లు వెలిశాయి. వివిధ రకాల పండ్ల బుట్టలను అలంకరించి స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇవి అందమైన ప్యాకింగ్‌లతో కొనుగోలుదారులను అమితంగా ఆకర్షిస్తున్నాయి.

మురళీనగర్ వైశాఖి పార్కులో..

మురళీనగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మురళీనగర్ వైశాఖీ స్పోర్ట్స్ పార్క్‌లో మంగళవారం కొత్త ఏడాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. షాపింగ్ సందడితోపాటు రాత్రి నృత్యాలు, మిమిక్రీ, గానాలాపనలతో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. పార్కు కమిటీ అధ్యక్షుడు ననపల వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన వేడుకల్లో కాలనీ వాసులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుని సంతోషంగా వేడుకల్లో పాల్గొన్నారు.

చీఫ్ సెక్రటరీకి అభినందన



ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి విజయానంద్‌కు బీజేపీ ఫ్లోర్ లీడర్ హోదాలో అభినందనలు తెలిపినట్టు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మంగళవారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో శతశాతం అమలు జరిగేలా చూడాలని ఆయన్ను కోరామన్నారు.

ఆనందకుమార్ పుష్పగుచ్ఛం: బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజును ఆయన కార్యాలయంలో మంగళవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా నారా కిషోర్

సీతమ్మధార, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): సీతంపేట మండల 24, 25 వార్డుల బీజేపీ అధ్యక్షుడిగా నియమితులైన నారా కిషోర్‌కు సీతమ్మధార బాలయ్యశాస్త్రి లే అవుట్‌లోని బీజేపీ కార్యాలయంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు నియామక పత్రం అందజేశారు. మర్రిపాలెంకి చెందిన మహ్మద్ హరిషాలికి రూ.43 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కూడా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అందచేశారు.

వ్యర్థాల యాజమాన్యంపై కమిషనర్ సూచనలు



ఎర్రిగెడ్డ వద్ద అధికారులకు సూచనలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ సంపత్‌కుమార్

అక్కయ్యపాలెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ప్రధాన గెడ్డలలో వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద్‌తో కలిసి జీవీఎంసీ జోన్-5 పరిధిలోని గంగుల గెడ్డ, ఎర్రి గెడ్డలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విశాఖపట్నం పోర్టు వద్ద సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ సమీపంలో కలుస్తున్న వ్యర్థాల వెలికితీత పనులను పరిశీలించామన్నారు. తొలగించిన వ్యర్థాలను పొడిబారిన వెంటనే కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలించాలని చెప్పారు. పోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గంగుల గెడ్డలోని వ్యర్థాలు తొలగించే విధానాన్ని పరిశీలించి వ్యర్థాలు మునిగిపోకుండా అడ్డుకునే యంత్రాన్ని (ఫ్లోటింగ్ ట్రేష్ బారియర్ల) ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎర్రిగెడ్డ సమీపంలో రైల్వే ట్రాక్ వద్ద వ్యర్థాలు నిలిచిపోవడంతో పోర్టు అథారిటీకి లేఖ రాసి వాటిని శుభ్రపరిచేవిధంగా చూడాలన్నారు. దుర్వాసన రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇకపై గెడ్డల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్లాస్టిక్ రహిత విశాఖకు సహకరించాలన్నారు.

వేంకటేశ్వర స్వామికి వేయి లడ్డూల నివేదన



ఎంవీపీ కాలనీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరులోని వేంకటేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెయి లడ్డూలతో నివేదన చేసిన అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ కార్యదర్శి ప్రసాదరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

12వ వార్డులో పింఛన్ల పంపిణీ

ఆరిలోవ డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 12వ వార్డులోని 31వ సచివాలయం పరిధిలో మంగళవారం వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. జోన్-2 కమిషనర్ ఫణిరామ్, ఎంపీడీవో శ్రీరాములు, విశాఖ పార్లమెంటరీ టీడీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఒమ్మి పోలారావు, సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ సింహాచలం తదితరులు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

ప్రాథమిక పాఠశాలలో క్రిస్మస్ సంబరాలు



విద్యార్థులతో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఆనందపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులే క్రైస్తవ మత బోధన చేయడం కలకలం రేపింది. మండలంలోని భీమన్నదొరపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులంతా క్రైస్తవులు. వీరంతా క్రిస్మస్ ముందునుంచీ పిల్లలతో బైబిల్ సూక్తులు చదివించి హిందూమతానికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేశారు. అంతేకాదు ఏసు ఒక్కడే దేముడని చెప్పడంతో పాటు వారితో ఏసు గీతాలు పాడించడం, నాటకాలు వేయించి, వారి తల్లిదండ్రులను క్రైస్తవ మతంలో చేరాలని ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ క్రమంలో చిన్నారులు తల్లిదండ్రులకు చెప్పడంతో గ్రామంలో ఈ విషయం చర్చనీయంగా మారింది. దీంతో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడంపై ఉపాధ్యాయులను నిలదీశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

హుద్‌హుద్ ఇళ్ల కేటాయింపుల్లో అక్రమాలపై చర్యలు : ఎమ్మెల్యే వెలగపూడి డిమాండ్



కమిటీకి వివరాలు వెల్లడిస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : హుద్‌హుద్ బాధితుల కోసం కేటాయించిన ఇళ్ల విషయంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవాలని గృహనిర్మాణ సంస్థ అధికారులను ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు కోరారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టరు ఏర్పాటు చేసిన కమిటీ మంగళవారం ఉషోదయ కూడలిలోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశమైంది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ వైసీపీ హయాంలో ఇష్టమొచ్చినట్టు బాధితుల జాబితా రూపొందించారని, ఆ పార్టీ నేతల ఒత్తిడి, డబ్బులు చేతులు మారడమే కీలకంలో లబ్ధిదారుల జాబితా తయారైందని ఆరోపించారు. అవినీతికి పాల్పడిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మత్స్యకార గ్రామాల్లో సర్వే చేసి తాజాగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు.అర్హులను మాత్రమే ఎంపిక చేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కమిటీలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, యూసీడీ ప్రాజెక్టు డైరెక్టర్ సత్యవేణి, తహసీల్దార్ జిలానీ ఉన్నారు.

ఆరిలోవ పోలీసుస్టేషన్‌ను సందర్శించిన సీపీ



ఆరిలోవ డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : స్థానిక పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం సాయంత్ర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి సందర్శించారు. పలు రికార్డులు పరిశీలించారు. 2024లో ముఖ్యమైన కేసులు వివరాలను సీఐ మల్లేశ్వర రావు, ఎస్‌లు వివరించారు. అనంతరం సీపీ మీడియాలో మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సమయల ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా నగర వ్యాప్తంగా నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గత ఏడాది రూ.185.21 కోట్లతో నగరాభివృద్ధి

మేయర్ గొలగాని హరివెంకటకుమారి



వివరాలు వెల్లడిస్తున్న మేయర్ హరివెంకటకుమారి, పక్కన డిప్యూటీ మేయర్లు

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధిలో గత ఏడాది రూ.185.21 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినట్టు మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. జీవీఎంసీ వార్షిక ప్రగతిని మంగళవారం ఆమె వివరించారు. ఏడాదిలో రూ.185.21 కోట్ల అంచనా వ్యయంతో 813 పనులు ప్రారంభించగా, రూ.18.19 కోట్లు విలువైన 197 పనులను పూర్తిచేశామన్నారు. రూ.131.84 కోట్ల అంచనాతో 22 ప్రధానరహదారుల నిర్మాణానికి టెండర్లు పిలవగా 13 పూర్తయ్యాయన్నారు. 69 రోడ్లపై 2,771 పాట్‌హోల్స్‌ను రూ.5.28 కోట్లతో మరమ్మతులు చేశామన్నారు. రూ.36.33 కోట్లతో ఐదు స్టేడియంలు, రూ.10.53 కోట్లతో శ్మశానవాటికల మరమ్మతులు, రూ.136.54 కోట్లతో నీటిసరఫరా విభాగంలో పనులు జరుగుతున్నాయన్నారు. ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో ఏడీబీ నుంచి రూ.447.62 కోట్లతోనిరంతర నీటిసరఫరా పథకం పనులు 71 శాతం పూర్తిచేశామన్నారు. అమృత్ పథకం కింద రూ.356.42 కోట్లతో 27 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 1,16,400 వీధికుక్కలకు స్టెరిలైజ్ చేశామని, మరో 12,363 కుక్కలకు చేయాల్సి ఉందన్నారు. దోమల నియంత్రణకు డ్రై డే, ఫాగింగ్ చేపడుతున్నామన్నారు. టిడ్కోలో 24,192 లబ్ధిదారులను ఎంపిక చేశామని, 2,496 ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, 1940 మందికి అప్పగించామన్నారు. 15 మాస్టర్‌ప్లాన్‌రోడ్ల నిర్మాణం జరుగుతోందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.470 కోట్ల ఆస్తిపన్ను లక్ష్యం పెట్టుకుని రూ.283.59 కోట్లు వసూలు చేశామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 5,025 ఫిర్యాదులందగా 4,482 పరిష్కరించామన్నారు. 2025లో సమ్మర్‌క్యాంప్ నిర్వహిస్తామన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ, పీఎం స్వనిధి పురస్కారం, పర్యావరణ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో ఉత్తమ నగరంగా అవార్డులు లభించాయన్నారు. కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సమావేశంలో కమిషనర్ పి.సంపత్‌కుమార్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్ పాల్గొన్నారు.

గంటాకు నేతల నూతన సంవత్సర శుభాకాంక్షలు



గంటాకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు మంగళవారం పలువురు టీడీపీ, జనసేన నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్, గృహనిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జీవీఎంసీ ఫ్లోర్‌లీడర్ పీలా శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, బల్ల శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, బొండా జగన్, జనసేన భీమిలి ఇన్‌చార్జి పంచకర్ల సందీప్, శాఖరి శ్రీనివాస్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

మిద్దె తోటల మహా నగరంగా విశాఖ

జీవీఎంసీ అదనపు కమిషనర్ సోమన్నారాయణ



మిద్దెతోటలపై మొక్కలను పరిశీలిస్తున్న ఏడీసీ సోమన్నారాయణ

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : మిద్దె తోటలకు మహానగరంగా విశాఖను తీర్చిదిద్దాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ సోమన్నారాయణ అన్నారు. ఎంవీపీ కాలనీలోని ఏఎస్ రాజా మహిళా జూనియర్ కళాశాలలో మంగళవారం కూరగాయల మొక్కల నారు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన కూరగాయలు పండించడంతో పాటు ఒకసారి వాడి వదిలేసే ప్లాస్టిక్‌ను ఇకపై వినియోగించడం మానేద్దాం అన్నారు. వంటింటి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసుకోవడం నేర్చుకోవాలని కోరారు. జీవీఎంసీ ఉద్యానవన శాఖ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ నగరవాసులు తమ ఇంటి ఆవరణలో అవకాశం ఉన్న చోట కూరగాయలు పండించుకోవాలని అన్నారు. బాల్కనీ, ఇంటి చుట్టూ ఖాళీ ప్రదేశం, డాబాపై పండించుకోవచ్చన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాసు, గ్రీన్ క్లైమేట్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, అధ్యాపకులు ఊర్మిళ, సుశీల తదితరులు మాట్లాడారు. డోన్ట్ యూజ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నినాదంతో విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు.



సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకం వద్దంటూ పకార్డులతో విద్యార్థులు

విద్యార్థులకు ఏయూ రిజిస్ట్రార్ అభినందనలు



విద్యార్థులను అభినందిస్తున్న రిజిస్ట్రార్ ధనుంజయరావు

వెంకోజీపాలెం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి) : దక్షిణ భారత యువజనోత్సవాల్లో ఏయూ తరపున పాల్గొని పతకాలు సాధించిన విద్యార్థులు, యువజన ఉత్సవాలలో పాల్గొన్న విద్యార్థులను ఏయూ రిజిస్ట్రార్ ఈఎన్ ధనుంజయరావు మంగళవారం తన కార్యాలయంలో అభినందించారు. తమిళనాడులోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో జరిగిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ కల్చరల్ ఫెస్ట్‌లో పాల్గొని నగరానికి చేరుకున్న విద్యార్థుల బృందాన్ని ఆయన అభినందించారు. ఏయూకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా ఆయన అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభను చూపాలని ఏయూ ప్రతిష్ఠను పెంచే విధంగా విద్యార్థులు తమ ప్రతిభలో రాణించాలని ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ధనుంజయరావు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థి వ్యవహారాల డీన్ డి.రాంబాబు, మేనేజర్ డాక్టర్ జి.కె.డి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్‌పీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ప్రణవ్‌గోపాల్, శ్రీనివాస్, సూర్యం తదితరులు

సిరిపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ పోరాట సమితి (ఏపీఎన్‌పీఎస్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవీ ప్రణవ్‌గోపాల్ ఆవిష్కరించారు. సిరిపురంలోని వీఎంఆర్డీఏ భవన్‌లోని ఆయన చాంబర్‌లో మంగళవారం ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం ద్వారా రానున్న రోజుల్లో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, కార్యదర్శి సూర్యం, కిలారి శ్రీనివాసరావు, నాగరాజు, మణికంఠ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మేయర్, జీవీఎంసీ కమిషనర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు

వెంకోజీపాలెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా, సకుటుంబంగా జీవించాలని కోరుకున్నట్టు వారు తెలిపారు.

కూటమి ప్రభుత్వానిది వంచన

మాజీ మంత్రి అమర్‌నాథ్



మాట్లాడుతున్న అమర్‌నాథ్

మద్దిలపాలెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : కూటమి పార్టీలు సూపర్ సిక్స్ అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేశాయని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు.

మంగళవారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ఆరునెలల పాలనంతా వంచన, మోసమన్నారు. ఆరు నెలల్లోనే జగన్ పాలన, కూటమి ప్రభుత్వం పాలన ఏ విధంగా ఉందో ప్రజలు గమనించారన్నారు. హామీలు అమలులోనే కాకుండా శాంతిభద్రతల్లోనూ చంద్రబాబు పట్టుకోల్పోయారని విమర్శించారు. ప్రజా సమస్యలపై రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. త్వరలో జగన్ జిల్లాల వారీగా పర్యటిస్తారని చెప్పారు. సమావేశంలో వైసీపీ నాయకులు రవి రెడ్డి, మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

గ్రీటింగ్ పాత మాట.. వాట్సాప్ కొత్త బాట

నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపే తీరులో నయా ట్రెండ్



గ్రీటింగ్స్.. ఒకప్పటి మాట..

మద్దిలపాలెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : అందమైన రంగులు అద్దిన కాగితం.. ఆప్యాయతలు కురిపించే అక్షరాలు.. వాటిని ఇముడ్చుకుని ఆకర్షణీయమైన కవరులో.. పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి.. కొత్త సంవత్సరంలోకి స్వాగతం పలుకుతూ సన్నిహితులు, స్నేహితులు, శ్రేయాభిలాషులు ఇచ్చుపుచ్చుకునే గ్రీటింగ్ కార్డులు నేడు అదృశ్యమయ్యాయి. తరతరాల నుంచి గ్రీటింగ్ కార్డుల ద్వారా శుభాకాంక్షలు తెలుపుకునే సంప్రదాయం కనుమరుగైంది. న్యూ ఇయర్ వస్తుందంటే చాలు.. బజార్ రోడ్డులపై రకరకాల గ్రీటింగ్ కార్డులు కొలువుదీరేవి. విద్యార్థులు, ఉద్యోగులు, స్నేహితులు, ప్రేమికులు గ్రీటింగ్ కార్డులను కొనుగోలు చేసి వాటితో న్యూ ఇయర్ విషెస్ తెలియజేసుకునేవారు. పరస్పరంగా చెప్పుకున్న శుభాకాంక్షలు, కొత్త సంవత్సరంతో కలుసుకున్న ఆనందం వారిలో వెల్లివిరిసేది. ఇదంతా గతం. వాట్సాప్ యాప్ రాకతో క్రమేపి గ్రీటింగ్ కార్డులు అదృశ్యయ్యాయి. యువత అంతర్జాల మత్తులో ఊగుతోంది. ఫోన్‌లో జస్ట్ ఒక సందేశంతో తమ ఆప్యాయత, అనురాగాలు ముగించేస్తున్నారు. 'హాయ్..' అనే సందేశంతో పలకరింపులు, సింబల్స్‌తో హగ్‌లు, ముద్దులు, తేనీరు, భోజనం, పళ్లు, చివరకు గిఫ్ట్‌లు కూడా వాట్సాప్‌లోనే పంపించేస్తున్నారు. కొవిడ్ ముందు వరకు ప్రత్యేక రోజులకు గ్రీటింగ్ కార్డులు ఇచ్చుపుచ్చుకునేవారు. సిరిపురం, సీతమ్మధార ఎంవీపీకాలనీ, మద్దిలపాలెం, ఇలా చాలా ప్రాంతాల్లో గ్రీటింగ్ దుకాణాలు యువతతో కళకళాడాడేవి. ఈ ఏడాది న్యూఇయర్ అంటే గ్రీటింగ్ కార్డుల దుకాణాలు బోసిపోయాయి. కార్డులు కొనుగోళ్లు లేకపోవడంతో కొంతమంది దుకాణదారులు ఆ వ్యాపారాలే మూసివేశారు. 14వ శతాబ్దంలో కర్రలపై ప్రారంభమై 15వ శతాబ్దంలో పేపర్‌పైకి వచ్చి 1930 నుంచి కలర్ అచ్చులతో ప్రాచుర్యం పొందిన గ్రీటింగ్ కార్డులు 2025తో అదృశ్యం కాబోతున్నాయంటే అతిశయోక్తి కాదమో.

అధికారం వద్దకే క్యూ కడుతున్న శుభాకాంక్షలు..

ఒకప్పుడు స్నేహితులు, శ్రేయాభిలాషులు, సన్నిహితులు చెప్పుకునే న్యూ ఇయర్ శుభాకాంక్షలు ప్రస్తుతం అధికారం ఉన్న వారి వద్దకే క్యూ కడుతోంది. ఉద్యోగులు పై అధికారిని కలిసి శుభాకాంక్షలు తెలపడం.. ప్రజాప్రతినిధుల ఇళ్లకు తమ ప్రాంత నాయకులు, అధికారులు వచ్చి శుభాకాంక్షలు తెలపడం ప్రస్తుతం ట్రెండ్‌గా మారింది. కొంత మంది ప్రముఖులు ఎవరు ఇంటికి రాలేదానని గుర్తించి మరీ నిలదీసే సంఘటనలు వెలుగు చూడడంతో, ఎందుకొచ్చిన గొడవని ఉదయం వెళ్లి బొకే చేతిలో పెట్టి బుద్ధిగా జారుకుంటున్నారు.

సినిమా గైడ్

● **బచ్చలమల్లి :** సంగం, రమాదేవి, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), తాతా (తగరపువలస)

● **విడుదల-2 :** శ్రీకన్య, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని(గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)

● **యుఐ :** శారద, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక)

● **ముఫాసా:** జగదాంబ, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), నటరాజ్-2 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)

● **పుష్ప-2 :** మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 20, వంకాయలు (తెలుపు)30, వంకాయలు (నలుపు) 50, బెండకాయలు 34, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 40, బీరకాయలు 52, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 14, క్యాబేజి 20, క్యారెట్ 40 దొండకాయలు 50, బంగాళదుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 100, అల్లం (పాతది)50, బరబాటి 42, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 30 దోస కాయలు 28, వె ల్లుల్లి (పెద్దవి) 270, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 50, పొటల్స్ 60, కీరదోస 30, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 44, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 40, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	570
విజయనగరం	574
శ్రీకాకుళం	574

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	95
లైవ్ ధర	115
విత్ స్కిన్	200
స్కిన్‌లెస్	210



లబ్ధిదారులతో మాట్లాడుతున్న గణబాబు

ముందస్తు పెన్షన్‌తో లబ్ధిదారుల్లో ఆనందం

పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు

మల్కాపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఒకరోజు ముందుగానే లబ్ధిదారులందరికీ పెన్షన్లు అందజేయడం పట్ల అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని పలు వార్డుల్లో మంగళవారం ఉదయం ఆరు గంటలకే ఆయన పర్యటించి పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెన్షన్ పొందేందుకు అర్హులైనప్పటికీ అందరూ ఎన్నో ఎన్నో ఇబ్బందులు పడేవారని ఇప్పుడలా కాకుండా ఇళ్లకే వచ్చి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలందరికీ గణబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జోన్-5 కమిషనర్ రాము, ఏడు వార్డుల ఏపీడీవో కృపానందం, సీవో మహాదేవి, టీడీపీ నాయకులు కోరాడ శ్రీనివాసరావు, పొత్తబత్తుల శ్రీనివాసరావు, కోలాట శంకర్, శీర రాము, బి.అప్పలరాజు, కె.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చినముషిడివాడలో పింఛన్లు పంపిణీ చేసిన పంచకర్ల



మహిళకు పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల, తదితరులు

పెందుర్తి: గ్రేటర్ 97వ వార్డులోని చినముషిడివాడలో వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరై స్పౌజ్ కేటగిరీ పింఛన్లు, వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సేనాపతి శంకరరావు, సేనాపతి సోమశేఖర్, పిళ్లా జగన్మోహనపాత్రుడు, గొర్లె అప్పారావు, ఆర్ఎస్ నాయుడు, డీబీఎల్ నాయుడు, దారపు వెంకటరమణ, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసే సైన్స్ ఎగ్జిబిషన్లు



ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులతో హెచ్ఎం కాంతం, తదితరులు

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకమైన ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయని అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయరాలు ఎంఎల్ఎస్ కాంతం అన్నారు. విద్యార్థులలో జ్ఞాపక శక్తిని, పట్టుదలను పెంపొందించే గణితం, సైన్స్ ఎగ్జిబిషన్లలో అందరూ చురుగ్గా పాల్గొనవలసిందిగా కోరారు. రెండో రోజైన మంగళవారం విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనా ప్రాజెక్టులు చూపరులను ఆకట్టుకున్నాయి. సదరు విద్యార్థులను హెచ్ఎం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిచంద్, మహ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. కాగా పాఠశాల ప్రాంగణంలో పలువురు విద్యార్థులు వేసిన రంగవల్లికలు చూపరులకు అబ్బురపరిచాయి.

సామాజిక భవనం నిర్మించాలని వినతి



పల్లాకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అగనంపూడి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 79వ వార్డు పరిధి శనివాడ వేపచెట్టు జంక్షన్ కూడలిలో సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు జనసేన పార్టీ స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ సామాజిక భవనం నిర్మిస్తే ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జనసేన వార్డు అధ్యక్షుడు మేడిశెట్టి విజయ్, నాయకులు గల్లా రామునాయుడు, వెంకటరమణ, సురేశ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

పంచగ్రామాల సమస్య పరిష్కారానికి చర్యలు: ఎమ్మెల్యే 'గంటా'



చిట్టివలసలో ఓ వృద్ధురాలికి పింఛన్ నగదును అందజేస్తున్న గంటా శ్రీనివాసరావు

సింహాచలం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పంచగ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 98వ వార్డు ఎస్సీకాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ప్రారంభించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ప్రతిఎన్నికల్లో పంచగ్రామాల భూసమస్య ప్రధానాంశంగా ఉంటోందని, మళ్లీ ఎన్నికల్లో ఈ సమస్య రాదన్నారు. ఇదే అంశంపై శాసనసభలో కూడా చర్చించామన్నారు. దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈఅంశాన్ని పరిష్కరించేందుకు అధికారులతో ఇప్పటికే చర్చించి సమగ్ర నివేదికను సిద్ధం చేశారన్నారు. త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్‌టీఎస్ రోడ్డు నిర్మాణం లో స్థలం కోల్పోయిన వారందరిని టీడీఆర్‌లు ఇప్పించే బాధ్యత తీసుకుంటున్నట్టు చెప్పారు. గతంలో భీమిలి నియోజకవర్గంలో తెదేపాకు 16 వేల సభ్యత్వాలు ఉండగా ఈ ఏడాది లక్ష సభ్యత్వా లు లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నట్టు చెప్పారు. దానిలో భాగంగా ఇప్పటివరకు 82 వేల మంది సభ్యత్వాలు తీసుకున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 13 లక్షల కోట్ల అప్పులు మిగిల్చినప్పటికీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుతూనే మరొకవైపు ప్రతినెలా ఒకటోతేదీనే లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. పింఛన్ల పంపిణీలో కార్పొరేటర్ పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, పట్నాల ధర్మరాజు, సిరిపురపు సురేష్, మేకా కాసుగోపాల్, అవినాష్, పైడిరాజు, గండ్రెడ్డి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. కాగా గంటా శ్రీనివాసరావు చిట్టివలస గ్రామ సచివాలయ పరిధిలో పలువురికి పింఛన్ల పంపిణీ చేశారు.

రేషన్ బియ్యం పక్కదారి!

» **అడుగడుగునా అక్రమాలు**

చోటుచేసుకుంటున్నాయని ఆరోపణలు



విజిలెన్స్ తనిఖీలో స్వాధీనమైన లేబుళ్లు లేని బియ్యం బస్తాలు (ఫైల్ ఫొటో)

పెందుర్తి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రజా పంపిణీ వ్యవస్థ పట్టు తప్పుతోంది. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. భారత ఆహార సంస్థ గోదాం నుంచి పౌరసరఫరాల శాఖ గోదాము చేరే వరకు అడుగడుగునా అక్రమాలే. తూకంలో తేడాలు, చేతివాటం, అక్రమ నిల్వలతో బియ్యం మాయమవుతున్నాయి. పెందుర్తి మండలంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పీడీఎస్ బియ్యం తీసుకోని తెల్ల రేషన్ కార్డుదారులు అధిక సంఖ్యలో ఉన్నారు. కార్డుదారులు తీసుకోని బియ్యాన్ని అక్రమ పద్ధతిలో మాయం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. లబ్ధిదారులకు పంపిణీ చేసే వాహనం నుంచే బియ్యాన్ని దళారీలు కొనుగోలు చేస్తున్నా నిరోధించే చర్యలు లేవు. ఇలా అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని నల్లబజార్‌కు తరలించి కొందరు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. పౌరసరఫరాల గోదాములు అక్రమ రవాణాకు అడ్డాగా మారాయన్న ఆరోపణలు ఉన్నాయి.

గతంలో పెందుర్తి మండలం లక్ష్మీపురంలో గల ఎఫ్‌సీఐ గోదాముకు లారీల కేటాయింపు ముసుగులో కొందరు బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్న విషయం పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో బహిర్గతమైంది. ఎఫ్‌సీఐ నుంచి పీడీఎస్ బియ్యం లారీల్లోకి చేరిన అనంతరం సీల్ వేస్తారు. మళ్లీ సరుకును పౌరసరఫరాల కేంద్రం వద్ద సీల్ పరిశీలించి దిగుమతి చేస్తారు. ఇక్కడే అక్రమాల దొంతర జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. బియ్యం బస్తాలకు కన్నంపెట్టి అక్రమమార్గంలో తస్కరిస్తున్నారు. సిబ్బందిని మచ్చిక చేసుకుని బియ్యం బస్తాల స్థానంలో గోనె సంచులను లెక్కకట్టి చూపి కనికట్టు చేస్తున్నారు. ఇలా ఎఫ్‌సీఐ నుంచి పౌరసరఫరాల గోదాం ద్వారా కార్డుదారులకు చేరుకునే వరకు అన్నీ మతలబులే!

బియ్యం పాలిష్ చేసి..

నరవ, పెందుర్తిలో రెండు చోట్ల ఓ ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 3,200 కేజీల పీడీఎస్ బియ్యాన్ని ఇటీవల పెందుర్తి పోలీసులు పట్టుకున్నారు. గ్రామాల్లో రేషన్ లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని దళారీల ద్వారా కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నారు. నిల్వ చేసిన బియ్యాన్ని అక్రమార్కులు నల్లబజార్‌లో కేజీ రూ.25 వంతున విక్రయిస్తున్నారు. వాటిని మిల్లర్లు పాలిష్ చేసి ఆకర్షణీయమైన సంచుల్లో ప్యాకింగ్ చేస్తున్నారు పాలిష్ చేసిన పీడీఎస్ బియ్యానికి ఏదో ఒక బ్రాండ్ పేరు చెప్పి విక్రయిస్తున్నారు. లోగుట్టు తెలిసిన అధికారులు మొక్కుబడి దాడులతో సరిపెట్టడంతో బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. బియ్యం బస్తాలపై ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ నెంబరు, ఎమ్ఆర్‌పీ ధర ప్యాకింగ్ తేదీ వివరాలతో కూడిన లేబుళ్లు ముద్రించకుండా ఆహార భద్రత, తూనికలు కొలతల చట్టం నిబంధనలకు విరుద్ధంగా బియ్యం విక్రయదారులు అధిక ధరలకు ప్రజలకు అంటగడుతున్నారు. నిరుడు వేపగుంటలో ఓ రైస్‌షాప్‌పై విజిలెన్స్ అధికారులు దాడి చేసి 400 బస్తాల బియ్యాన్ని పట్టుకున్నారు. బియ్యం విక్రయాలపై సరైన నిఘా లేక అక్రమాలు కొనసాగుతున్నాయని రుజువవుతుంది.

గత ఏడాది రూ.185.21 కోట్లతో నగరాభివృద్ధి

» **మేయర్ గొలగాని హరివెంకటకుమారి**



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ హరివెంకటకుమారి

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధిలో గత ఏడాది రూ.185.21 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినట్టు మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. జీవీఎంసీ వార్షిక ప్రగతిని మంగళవారం ఆమె వివరించారు. ఏడాదిలో రూ.185.21 కోట్ల అంచనా వ్యయంతో 813 పనులు ప్రారంభించగా, రూ.18.19 కోట్లు విలువైన 197 పనులను పూర్తిచేశామన్నారు. రూ.131.84 కోట్ల అంచనాతో 22 ప్రధానరహదారుల నిర్మాణానికి టెండర్లు పిలవగా 13 పూర్తయ్యాయన్నారు. 69 రోడ్లపై 2,771 పాట్‌హోల్స్‌ను రూ.5.28 కోట్లతో మరమ్మతులు చేశామన్నారు. రూ.36.33 కోట్లతో ఐదు స్టేడియంలు, రూ.10.53 కోట్లతో శ్మశానవాటికల మరమ్మతులు, రూ.136.54 కోట్లతో నీటిసరఫరా విభాగంలో పనులు జరుగుతున్నాయన్నారు. ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో ఏడీబీ నుంచి రూ.447.62 కోట్లతో నిరంతర నీటిసరఫరా పథకం పనులు 71 శాతం పూర్తిచేశామన్నారు.

అమృత్ పథకం కింద రూ.356.42 కోట్లతో 27 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 1,16,400 వీధికుక్కలకు స్టెరిలైజ్ చేశామని, మరో 12,363 కుక్కలకు చేయాల్సి ఉందన్నారు. దోమల నియంత్రణకు డ్రై డే, ఫాగింగ్ చేపడుతున్నామన్నారు. టిడ్కోలో 24,192 లబ్ధిదారులను ఎంపిక చేశామని, 2,496 ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, 1940 మందికి అప్పగించామన్నారు. 15 మాస్టర్‌ప్లాన్‌రోడ్ల నిర్మాణం జరుగుతోందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.470 కోట్ల ఆస్తిపన్ను లక్ష్యం పెట్టుకుని రూ.283.59 కోట్లు వసూలు చేశామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 5,025 ఫిర్యాదులందగా 4,482 పరిష్కరించామన్నారు. 2025లో సమ్మర్‌క్యాంప్ నిర్వహిస్తామన్నారు. పారిశుధ్య నిర్వహణ, పీఎం స్వనిధి పురస్కారం, పర్యావరణ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో ఉత్తమ నగరంగా అవార్డులు లభించాయన్నారు. కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సమావేశంలో కమిషనర్ పి.సంపత్‌కుమార్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్ పాల్గొన్నారు.

ప్రధాన కూడళ్లలో నిఘా నేత్రాలు

» **నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించేవారిని గుర్తించేందుకు ఏర్పాటు**


» **త్వరలో శివారు ప్రాంతాల్లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామంటున్న ట్రాఫిక్ పోలీస్ అధికారులు**



పెదగంట్యాడ కూడలిలో సీసీ కెమెరాలు



ఫైర్ స్టేషన్ జంక్షన్‌లో..



సిద్దేశ్వరం రోడ్డులో..

పెదగంట్యాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పెదగంట్యాడ ప్రాంతంలోని ప్రధాన కూడళ్లు, రోడ్లు నిఘా వలయంలో ఉన్నాయి. ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా, నిశితంగా పరిశీలించేందుకు సామర్థ్యం కలిగిన సీసీ కెమెరాలను అమర్చారు. గతంలో పెదగంట్యాడ ప్రధాన జంక్షన్‌లో మాత్రమే సీసీ కెమెరాలు ఉండేవి. దశలవారీగా వీటిని అన్ని ప్రధాన కూడళ్లకు, రహదారులకు విస్తరించారు.

పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్‌లో నాలుగు వైపులా, పెదగంట్యాడ పారిశ్రామికవాడ రోడ్డులో, సిద్దేశ్వరం రహదారిలో, బాలచెరువు రోడ్డులో, నెల్లిముక్కు ప్రధాన జంక్షన్‌లో, బీసీ రోడ్డులోని మహాత్మాగాంధీ కూడలిలో అన్ని వైపులా, గంగవరం పోర్టు రోడ్డులో నిఘా నేత్రాలను ఏర్పాటు చేశారు. గతంలో ఏదో ఒక ప్రాంతానికి పరిమితమైన ఈ నిఘా వ్యవస్థ ఇప్పుడు అన్ని ప్రాంతాలకు విస్తరించింది. ఇవి నేర నియంత్రణకే కాకుండా, నేరస్థులను పట్టుకునేందుకు కూడా దోహదపడతాయని ట్రాఫిక్ పోలీస్ అధికారులు చెబుతున్నారు.

అలాగే జంక్షన్‌లలో ట్రాఫిక్ పరిస్థితిని గుర్తించేందుకు, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వారి వాహనాలను గుర్తించేందుకు, రెడ్ సిగ్నల్ జంప్ చేసేవారిని గుర్తించేందుకు ఇవి ఉపయోగపడతాయని ట్రాఫిక్ పోలీసులు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో సంచరించేవారు, రాత్రివేళల్లో పారిశ్రామిక వాడకు రాకపోకలు సాగించే వాహనాలను వీటి ద్వారా గుర్తించగలుగుతామన్నారు. కాగా సీసీ కెమెరాల వ్యవస్థను త్వరలో శివారు ప్రాంతాలకు కూడా విస్తరించే ప్రతిపాదన ఉన్నట్టు ట్రాఫిక్ పోలీస్ అధికారులు వెల్లడించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరు

సీపీఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కె.సత్యనారాయణ

పెదగంట్యాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరు సాగిస్తుందని పార్టీ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కె.సత్యనారాయణ అన్నారు. సీపీఐ శతవార్షికోత్సవాలను మంగళవారం గంగవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కుల సాధన కోసం సీపీఐ అగ్ర భాగాన నిలుస్తుందన్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా సీపీఐ ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.అచ్యుతరావు, సీపీఐ నాయకులు పల్లేటి పోలయ్య, వై.నందన్న, పోతన్న, కె.మాధవరావు, పి సోమేష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత గంగవరం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎరిపిల్లి దానయ్యమ్మ సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే జాలారి పల్లిపాలెంలో కె.పోతయ్య సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల క్రైస్తవ మత ప్రచారం

ఆనందపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులే క్రైస్తవ మత బోధన చేయడం కలకలం రేపింది. మండలంలోని భీమన్నదొరపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులంతా క్రైస్తవులు. వీరంతా క్రిస్మస్ ముందునుంచీ పిల్లలతో బైబిల్ సూక్తులు చదివించి హిందూమతానికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేశారు. అంతేకాదు ఏసు ఒక్కడే దేముడని చెప్పడంతో పాటు వారితో ఏసు గీతాలు పాడించడం, నాటకాలు వేయించి, వారి తల్లిదండ్రులను క్రైస్తవ మతంలో చేరాలని ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ క్రమంలో చిన్నారులు తల్లిదండ్రులకు చెప్పడంతో గ్రామంలో ఈ విషయం చర్చనీయంగా మారింది. దీంతో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడంపై ఉపాధ్యాయులను నిలదీశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

కల్యాణ వెంకన్న ఆలయంలో ధనుర్మాస పూజలు

అగనంపూడి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 79 వార్డు పరిధి శాంతినగర్‌లో గల శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. అలాగే 16వ పాశురం చదివి వినిపించి విశిష్టతను వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త ఈకే. చారి, ప్రతినిధులు సాహిబ్‌నాయుడు, గొల్లవిల్లి వెంకటరావు, ఉమామహేశ్వరరావు, కృష్ణారావు, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.



రహదారిపై వృథాగా పారుతున్న తాగునీరు

మరమ్మతులకు గురైన పైపు లైన్

రెండు రోజుల పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం

అగనంపూడి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డు పరిధి అగనంపూడి షిర్డీసాయి బాబా ఆలయం వద్ద గల 60ఎంఎం ప్రధాన పైపు లైన్ మంగళవారం మరమ్మతులకు గురైంది. పైపులైన్ ఒత్తిడికి గురవ్వడంతో ఒక్కసారిగా అండర్ గ్రౌండ్‌లో ఉన్న పైప్ లైన్ పగిలిపోయింది. దీంతో పెద్దఎత్తున నీరు బయటకు ప్రవహించింది. సుమారు రెండు గంటల పాటు జాతీయ రహదారి మీదుగా నీరు పారింది. ఈ విషయం తెలుసుకున్న జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం అధికారులు వాల్వ్‌లకు మూసివేశారు. ఈ కారణం నీటి సరఫరా నిలిచిపోవడంతో 77, 79, 85, 85, 88 వార్డుల్లోని ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

మరమ్మతులకు చర్యలు

పగిలిపోయిన ప్రధాన పైపు లైన్‌ను జీవీఎంసీ తాగునీటి సరఫరా అధికారులు పరిశీలించారు. మరమ్మతు పనులు చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. అండర్ గ్రౌండ్‌లో ఉన్న పైప్‌లైన్ ఓపెన్ చేసేందుకు రోడ్డును తవ్వాల్సి ఉందని, ఈ పనులు పూర్తి చేసేందుకు రెండు రోజుల సమయం పడుతుందన్నారు. ఈ పనులు పూర్తయ్యేంత వరకు నీటి సరఫరా జరగదని, ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తించి తమకు సహకరించవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

అప్పన్న ఆలయంలో పగల్‌పత్తు ఉత్సవాలు ప్రారంభం



బేడా మండపంలో తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

సింహాచలం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహస్వామి సన్నిధిలో పగల్ పత్తు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని బంగారు తొళక్కంలో అధిష్ఠింపజేశారు. అనంతరం బేడామండప తిరువీధి జరిపారు. అష్టదిక్పాలకులకు ప్రత్యేక పూజలు చేసి నీరాజనాలు సమర్పించారు. మంగళవారం గోదాదేవికి భక్తి ప్రపత్తులతో నీరాజనాలు అర్పించారు. తిరుప్పావైలోని నాయగనాయ(15వ) పాశురాన్ని విన్నపాలు చేశారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని విజయవంతం చేసేలా ఏర్పాట్లు చేయాలని ఈవో వేంద్ర త్రినాథరావు అధికారులను ఆదేశించారు. ఈవో వెంట ప్రధానార్చకులు ఐవీ రమణాచార్యులు, శ్రీనివాసరాజు, రాంబాబు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్

కూటమి ప్రభుత్వానిది వంచన

పార్టీలు నమ్మించి మోసం చేశాయి

మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

మద్దిలపాలెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కూటమి పార్టీలు సూపర్ సిక్స్ అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేశాయని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. మంగళవారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ఆరు నెలల పాలనంతా వంచన, మోసమన్నారు. ఆరు నెలల్లోనే జగన్ పాలన, కూటమి ప్రభుత్వం పాలన ఏ విధంగా ఉందో ప్రజలు గమనించారన్నారు. హామీలు అమలులోనే కాకుండా శాంతిభద్రతల్లోనూ చంద్రబాబు పట్టుకోల్పోయారని విమర్శించారు. ప్రజా సమస్యలపై రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. త్వరలో జగన్ జిల్లాల వారీగా పర్యటిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు రవిరెడ్డి, మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సింధియా, డిసెంబర్ 31, (ఆంధ్రజ్యోతి): హిందూస్థాన్ షిప్‌యార్డ్ వైస్సార్ టీయూసీ యూనియన్ కార్యాలయంలో మంగళవారం సూపర్‌వైజర్ నూకరాజు ఆధ్వర్యంలో మంగళవారం సీనియర్ నాయకులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి వేయి లడ్డూల నివేదన



వేంకటేశ్వరస్వామికి నివేదించిన లడ్డూలు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరులోని వేంకటేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెయ్యి లడ్డూలను శ్రీవారికి నివేదన చేసిన అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ కార్యదర్శి ప్రసాదరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సినిమా గైడ్

- **బచ్చలమల్లి:** సంగం, రమాదేవి, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), తాతా (తగరపువలస)
- **విడుదల-2:** శ్రీకన్య, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని(గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **యుఐ:** శారద, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక)
- **ముఫాసా:** జగదాంబ, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య, మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), నటరాజ్-2 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **పుష్ప-2:** మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 20, వంకాయలు (తెలుపు)30, వంకాయలు (నలుపు) 50, బెండకాయలు 34, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 40, బీరకాయలు 52, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 14, క్యాబేజి 20, క్యారెట్ 40 దొండకాయలు 50, బంగాళ దుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 100, అల్లం (పాతది)50, బరబాటి 42, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 30 దోస కాయలు 28, వెల్లుల్లి (పెద్దవి) 270, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 50, పొటల్స్ 60, కీరదోస 30, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 44, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 40, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	570
విజయనగరం	574
శ్రీకాకుళం	575

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	95
ఫారం ధర	115
విత్ స్కిన్	200
స్కిన్‌లెస్	210

మార్కెట్లకు నూతన సంవత్సర శోభ

కొనుగోలుదారులతో కిటకిటలాడిన స్వీట్లు, పండ్లు, బొకేల దుకాణాలు



గోపాటపట్నం ప్రధాన రహదారిలో విక్రయిస్తున్న బొకేలు



ఎన్ఏడీలో స్టాళ్లను ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయిస్తున్న దృశ్యం

గోపాలపట్నం, డిసెంబర్ 31 (ఆంధ్రజ్యోతి): నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో గోపాలపట్నం ప్రధాన రహదారిలోని బజారులకు కొత్త శోభ సంతరించకుంది. దీంతో మంగళవారం సాయంత్రం నుంచి బజారులన్నీ కిక్కిరిసిన జనాలతో పండగ వాతావరణం నెలకొంది. న్యూ ఇయర్ సంబరాల్లో భాగంగా కేక్‌లు, స్వీట్లు, పండ్లు, బొకేలు విక్రయించే దుకాణాలు కొనుగోలుదారులతో రద్దీగా దర్శనమిచ్చాయి. గోపాలపట్నం ప్రధాన రహదారిలోని బేకరీలు, స్వీట్స్ షాపుల్లో అసాధారణంగా విక్రయాలు జరిగాయి. కాగా బొకేల అమ్మకాలు సాయంత్రం నుంచి జోరందుకున్నాయి. ఇక మద్యం విక్రయాల గురించి చెప్పనక్కరేదు. సాయంత్రం నుంచే మద్యం షాపులన్నీ కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి. కాగా పండ్లు, పువ్వులు, బొకేల ధరలకు రెక్కలు వచ్చాయి. వీటికి మంచి డిమాండ్ ఉండడంతో సాధారణ రోజుల్లో కన్నా అధిక ధరలకు వ్యాపారులు విక్రయిస్తున్నారని పలువురు కొనుగోలుదారులు వాపోయారు. పండ్ల అమ్మకాలు కూడా ఆశాజనకంగా సాగాయి.

ఆఫర్ల సందడి..

కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకుని బిరియానీ, కేక్‌లు విక్రయించే దుకాణాల్లో ప్రకటించిన ప్రత్యేక ఆఫర్లు కొనుగోలుదారులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో వాటి కొనుగోలు కోసం జనం బారులుతీరారు. సాధారణ రోజుల కంటే తక్కువ ధరలకే బిరియానీ, కేక్‌లు లభించడంతో వాటి కొనుగోలుకు అత్యధికులు ఆసక్తి కనబరిచారు. కాగా న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా అందరూ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపేవారితో ఎక్కువగా ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉన్నందున్న నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్లలో లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా నిఘా పెట్టారు.

బ్రేకరీల వద్ద సందడే సందడి

ఎన్.ఎ.డి.జంక్షన్: కొత్త సంవత్సర సంబరాల నేపథ్యంలో ఎన్ఏడీ బాజీ జంక్షన్, సుసర్ల కాలనీ డబుల్ రోడ్డులో బ్రేకరీల షాపులు, హోటళ్ల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఎన్ఏడీ, సుసర్ల కాలనీ పరిసరాల్లో బ్రేకరీ షాపుల యాజమానులు తమ దుకాణాల ముందు ప్రత్యేక కౌంటర్లనుఎ ఏర్పాటు చేసి మరీ కేక్‌ల విక్రయాలు చేపట్టారు. అలాగే పలు హోటళ్ల నిర్వాహకులు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి బిరియానీల విక్రమాలు చేపట్టారు.



రికార్డులను తనిఖీ చేస్తున్న ఏసీపీ వాసుదేవ్

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ట్రాఫిక్ ఏసీపీ

పెందుర్తి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పెందుర్తి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ట్రాఫిక్ ఏసీపీ వాసుదేవ్ సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేయడంతో పాటు ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చేపట్టిన చర్యలపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల జోన్‌గా పెందుర్తి పరిగణనలో ఉన్నందున పటిష్ఠమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించారు. డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారికి జరిమానాతో పాటు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. డిసెంబరు 31 రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా రోడ్డు ప్రమాదాలకు తావివ్వకుండా వ్యవహరించాలని సూచించారు. స్టేషన్ నిర్వహణ పట్ల ఏసీపీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట టాఫిక్ ఎస్ఐ నర్సింగరాజు, సిబ్బంది ఉన్నారు.

దారి దోపిడీకి పాల్పడిన ఆరుగురి అరెస్టు



పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు

ఉక్కుటౌన్ షిప్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చెడు అలవాట్లకు బానిసై, సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో ఓ వ్యక్తిని బెదిరించి దారి దోపిడికి పాల్పడిన ఆరుగురు వ్యక్తులను స్టీల్‌ప్లాంట్ క్రైమ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. డిసెంబరు 27వ తేదీ రాత్రి వడ్లపూడి ప్రాంతానికి చెందిన కర్రి మహేశ్ అనే వ్యక్తి స్టీల్‌ప్లాంట్ నుంచి కూర్మన్నపాలెం వైపు వెళుతూ మార్గమధ్యలో కాలకృత్యాల కోసం వాహనాన్ని ఆపారు. అదే సమయంలో ఆరుగురు వ్యక్తులు మహేశ్ మెడపై కత్తి పెట్టి బెదిరించి సమీపంలోని తుప్పల్లోకి లాక్కెళ్లి భౌతికంగా దాడి చేశారు. మహేశ్ వద్దనున్న ఓ బంగారు చైను, రూ.7,500ను ఎత్తుకుపోయారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

నగర పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చి ఆదేశాల మేరకు డీసీపీ లతామాధురి, సౌత్ క్రైమ్ సీఐ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. విచారణ చేపట్టాన వారు అగనంపూడి ప్రాంతానికి చెందిన ముద్ద అజయ్ (21), గేదెల చేతన్ (20), నంబారు అజయ్ (19), పల్లి రాజు (19), ఉసిరికి వాసు దేవరావు (19)లు దారి దోపిడీకి పాల్పడినట్టు గుర్తించి అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి బంగారు చైన్, ఓ కత్తి, మొబైల్ ఫోన్, రూ.ఐదు వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

శ్రీవారి ఆలయాల్లో వైభవంగా ధనుర్మాసోత్సవాలు



నవనీతధారియైన వేంకటేశ్వరస్వామి

విమాన్‌నగర్‌లో నవనీతంతో దర్శనమిచ్చిన వేంకటేశ్వరస్వామి

వేపగుంట/ఎన్.ఎ.డి.జంక్షన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నాయుడుతోటలోని రవినగర్ శేషాద్రి కొండపై ఉన్న కల్యాణ వేంకటేశ్వరాలయంలో మంగళవారం వేకువజామున శ్రీవారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. తిరుప్పావై ప్రవచనాన్ని ఆలయ అర్చకులు పఠించడంతో పాటు గోదాదేవిగా పేజలు చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీవారిని దర్శించుకున్నారు. భరత్‌నగర్ సమీపంలోని శ్రీలక్ష్మీనరసింహనగర్‌లోని గోపీజన వల్లభస్వామి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే 90వ వార్డు పరిధి విమాన్‌నగర్‌లో గల వైకుంఠ వేంకంటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారిని 20 కిలోల వెన్న, బాదం, పిస్తా, చెర్రీస్‌తో కలిపి శోభాయమానంగా అలంకరించారు. గోదారంగనాథులకు సుప్రబాత సేవ జరపడంతో పాటు తిరుప్పావై ప్రవచనం, ,నిత్యారాధన చేపట్టారు.

నేడు వెంకటాద్రిపై నవనీత అలంకరణలో..

పెందుర్తి: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా వెంకటాద్రి శిఖరంపై గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం శ్రీవారిని నవనీతం (వెన్న)తో ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరపనున్నారు. కాగా మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి విశేష హారతులిచ్చారు. గోదాదేవికి కుంకమార్చన చేశాక తిరుప్పావై పఠించారు. గోదాదేవి పాశురాన్ని శ్రీవారికి నివేదించారు. ఆరు రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు.

ఇళ్ల నుంచి ప్రజలు వెళ్లి ఇస్తేనే చెత్త బండి కదిలేది!

- పురుషోత్తపురం రామాలయం వీధిలో ఇంటింటికీ వెళ్లి సేకరించని సిబ్బంది
- జీవీఎంసీ తమకు డబ్బాలు ఇవ్వలేదని అడిగిన వారికి సమాధానం



వీధి చివరన ఉన్న వాహనం వద్దకు వెళ్లి చెత్త ఇస్తున్న మహిళలు

వేపగుంట డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 94వ వార్డు పురుషోత్తపురం రామాలయం వీధిలో చెత్త తరలింపులో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడి వారు ఎవరి ఇళ్లలో చెత్తను వారు డబ్బాల్లో తీసుకు వెళ్లి వీధి చివర ఉన్న క్లాప్ వాహనంలో వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధరణంగా వీధి రోడ్డు వెడల్పు సక్రమంగా లేనిచోట క్లాప్ వాహనాలను రోడ్డు చివర పెట్టి, సిబ్బంది ఇంటింటికీ వెళ్లి డబ్బాల్లో చెత్తను సేకరిస్తుంటారు. కానీ దీనికి భిన్నంగా ఇక్కడ క్లాప్ వాహనం సిబ్బంది వ్యవహరిస్తున్నారని పలు వురు మండిపడుతున్నారు. చెత్తను సేకరించే పెద్ద ప్లాస్టిక్ డబ్బాలు తమ వద్ద లేవని, మీరే చెత్తను ఇక్కడకు తీసుకవచ్చి వేయాలని ఆయా ఇళ్ల యజమానులకు వీరు ఖరాఖండిగా తేల్చి చెపుతున్నారు. దీంతో చేసేది లేక ఇళ్లలో ఎన్ని పనులు ఉన్నప్పటికీ వాటిని మానుకుని మహిళలు తడి, పొడి చెత్తను వీధి చివర ఉన్న వాహనం వద్దకు తీసుకు వెళ్లి ఇస్తున్నారు. దీనిపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ తమకు డబ్బాలు ఇవ్వలేదని, దీనిపై మీరు ఎవరికి ఫిర్యాదు చేసుకున్నా తమకు ఇబ్బంది లేదని సదరు సిబ్బంది సమాధానం ఇస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఇళ్లలో చెత్తను బయట వేయడం వల్ల తలెత్తే సమస్యలు తమకు తెలుసునని, అందువల్లే క్లాప్ వాహనం వచ్చే వరకు వేసి చూసి తీసుకు వెళ్లి సామాజిక బాధ్యతగా ఇస్తున్నామని మహిళలు చెపుతున్నారు. ఈ సమస్యపై జీవీఎంసీ అధికారులు తక్షణమే స్పందించాల్సిందిగా వారంతా కోరుతున్నారు.

కాలువ పనులను పరిశీలించిన కార్పొరేటర్



కాలువ పనులను పరిశీలిస్తున్న బొమ్మిడి రమణ, తదితరులు

ఎన్.ఎ.డి.జంక్షన్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 90వ వార్డు పరిధి సుసర్లకాలనీ చంద్రమౌళీశ్వరాలయం నుంచి పేస్టరీ చెఫ్ వరకు రూ.19.93 లక్షలతో చేపడుతున్న కాలువ పనులను మంగళవారం ఎస్.ఈ. రామ్మోహన్‌తో కలిసి కార్పొరేటర్ బొమ్మిడి రమణ పరిశీలించారు. ఈ ప్రాంతంలో అధికంగా డ్రైనేజీ పారే అవకాశం ఉన్నందున కాలువ నిర్మాణంలో పూర్తి నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అపరిష్కృత సమస్యలతో రోడ్ల నిర్మాణానికి ఆటంకం

రైల్వే అధికారులకు విన్నవించినా స్పందన కరువు
తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు



నిర్మాణానికి నోచుకోని రవీంద్రనగర్-బాజీ జంక్షన్ రహదారి

గోపాలపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే సమస్యల వల్ల పలు రహదారులు నిర్మాణానికి నోచుకోపోవడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గోపాలపట్నం పరిసర ప్రాంతాలు దినదినాభివృద్ధి సాధిస్తున్నా రైల్వే సమస్యల కారణంగా పలుచోట్ల రోడ్ల నిర్మాణం చేపట్టడానికి వీల్లేక పోవడంతో ప్రజలు జనాలు ఇబ్బందులు పడుతున్నారు. గడిచిన దశాబ్దంన్నర కాలంలో గోపాలపట్నం పరిసర ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయి. అయితే రైల్వే సమస్యల కారణంగా గోపాలపట్నం పరిసరాల్లో గల పలు ప్రాంతాల్లో రహదారుల నిర్మాణ పనులు చేపట్టడానికి వీలుపడటం లేదు. గోపాలపట్నం శ్మశానవాటిక వెనక భాగంలో గల రవీంద్రనగర్ నుంచి బాజీ జంక్షన్ వరకు గల బైపాస్ రహదారిని నిర్మించడానికి దశాబ్ద కాలంగా నాయకులు కృషి చేస్తున్నా రైల్వే అధికారులు అడ్డు చెప్పడంతో ఆ పనులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. దీంతో ఈ మార్గం నుంచి రాకపోకలు సాగించే వాహన చోదకులు నిత్యం ఇక్కట్లకు గురవుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణం చేపడితే గోపాలపట్నం దిగువ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగించే వేలాది మంది ప్రజలు గోపాలపట్నం బీఆర్‌టీఎస్ రహదారిని చేరకుండానే నేరుగా బాజీ జంక్షన్ చేరే బైపాస్‌గా కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుంది.

రైల్వే అధికారులు సహకరిస్తేనే పరిష్కారం

జీవీఎంసీ 91, 92 వార్డుల పరిధిలో రైల్వే సమస్యల కారణంగా రోడ్ల నిర్మాణానికి దశాబ్దాల కాలంగా సమస్యలు వెంటాడుతున్నాయి. స్థానికులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ రైల్వే డీఆర్ఎంతో పాటు పలువురు ఉన్నతాధికారులతో కూడా పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చాలాసార్లు చర్చలు జరిపారు. ఈ క్రమంలో రైల్వే, జీవీఎంసీ అధికారులు ఉమ్మడిగా సర్వేలు కూడా జరిపారు. అయితే ఆ సమస్య పరిష్కారానికి మాత్రం నోచుకోవడం లేదు. రైల్వే అధికారులు సహకరిస్తే గానీ సమస్యకు పరిష్కారం జరిగే సూచనలు కనిపించడం లేదు. ఇప్పటికైనా ఈ సమస్యల పరిష్కరించడానికి అధికారులు, నేతలు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


లబ్ధిదారులతో మాట్లాడుతున్న గణబాబు

ముందస్తు పెన్షన్‌తో లబ్ధిదారుల్లో ఆనందం

పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు

మల్కాపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఒకరోజు ముందుగానే లబ్ధిదారులందరికీ పెన్షన్లు అందజేయడం పట్ల అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి పి.గణబాబు పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతంలోని పలు వార్డుల్లో మంగళవారం ఉదయం ఆరు గంటలకే ఆయన పర్యటించి పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెన్షన్ పొందేందుకు అర్హులైనప్పటికీ అందరూ ఎన్నో ఎన్నో ఇబ్బందులు పడేవారని ఇప్పుడలా కాకుండా ఇళ్లకే వచ్చి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలందరికీ గణబాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జోన్‌-5 కమిషనర్ రాము, ఏడు వార్డుల ఏపీడీవో కృపానందం, సీవో మహాదేవి, టీడీపీ నాయకులు కోరాడ శ్రీనివాసరావు, పొత్తబత్తుల శ్రీనివాసరావు, కోలాట శంకర్, శీర రాము, బి.అప్పలరాజు, కె.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

చినముషిడివాడలో పింఛన్లు పంపిణీ చేసిన పంచకర్ల


మహిళకు పెన్షన్ అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల, తదితరులు

పెందుర్తి: గ్రేటర్ 97వ వార్డులోని చినముషిడివాడలో వార్డు కార్పొరేటర్ సేనాపతి వసంత ఆధ్వర్యంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హాజరై స్పౌజ్ కేటగిరీ పింఛన్లు, వృద్ధులు, దివ్యాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సేనాపతి శంకరరావు, సేనాపతి సోమశేఖర్, పిళ్లా జగన్మోహనపాత్రుడు, గొర్లె అప్పారావు, ఆర్‌ఎస్ నాయుడు, డీబీఎల్ నాయుడు, దారపు వెంకటరమణ, కేశవ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభను వెలికితీసే సైన్స్ ఎగ్జిబిషన్లు


ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థులతో హెచ్‌ఎం కాంతం, తదితరులు

అక్కిరెడ్డిపాలెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకమైన ప్రతిభను వెలికితీసేందుకు సైన్స్, మ్యాథ్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయని అక్కిరెడ్డిపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎంఎల్‌ఎస్ కాంతం అన్నారు. విద్యార్థులలో జ్ఞాపక శక్తిని, పట్టుదలను పెంపొందించే గణితం, సైన్స్ ఎగ్జిబిషన్లలో అందరూ చురుగ్గా పాల్గొనవలసిందిగా కోరారు. రెండో రోజైన మంగళవారం విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనా ప్రాజెక్టులు చూపరులను ఆకట్టుకున్నాయి. సదరు విద్యార్థులను హెచ్‌ఎం అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిచంద్, మహ్మద్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు. కాగా పాఠశాల ప్రాంగణంలో పలువురు విద్యార్థులు వేసిన రంగవల్లికలు చూపరులకు అబ్బురపరిచాయి.

సామాజిక భవనం నిర్మించాలని వినతి


పల్లాకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అగనంపూడి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 79వ వార్డు పరిధి శనివాడ వేపచెట్టు జంక్షన్ కూడలిలో సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని కోరుతూ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు జనసేన పార్టీ స్థానిక నాయకులు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ సామాజిక భవనం నిర్మిస్తే ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జనసేన వార్డు అధ్యక్షుడు మేడిశెట్టి విజయ్, నాయకులు గల్లా రామునాయుడు, వెంకటరమణ, సురేశ్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

పంచగ్రామాల సమస్య పరిష్కారానికి చర్యలు: ఎమ్మెల్యే 'గంటా'


చిట్టివలసలో ఓ వృద్ధురాలికి పింఛన్ నగదును అందజేస్తున్న గంటా శ్రీనివాసరావు

సింహాచలం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పంచగ్రామాల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులేస్తోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 98వ వార్డు ఎస్సీకాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ప్రారంభించిన తరువాత మీడియాతో మాట్లాడుతూ ప్రతిఎన్నికల్లో పంచగ్రామాల భూసమస్య ప్రధానాంశంగా ఉంటోందని, మళ్లీ ఎన్నికల్లో ఈ సమస్య రాదన్నారు. ఇదే అంశంపై శాసనసభలో కూడా చర్చించామన్నారు. దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఈఅంశాన్ని పరిష్కరించేందుకు అధికారులతో ఇప్పటికే చర్చించి సమగ్ర నివేదికను సిద్ధం చేశారన్నారు. త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్‌టీఎస్ రోడ్డు నిర్మాణం లో స్థలం కోల్పోయిన వారందరిని టీడీఆర్‌లు ఇప్పించే బాధ్యత తీసుకుంటున్నట్టు చెప్పారు. గతంలో భీమిలి నియోజకవర్గంలో తెదేపాకు 16 వేల సభ్యత్వాలు ఉండగా ఈ ఏడాది లక్ష సభ్యత్వా లు లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేస్తున్నట్టు చెప్పారు. దానిలో భాగంగా ఇప్పటివరకు 82 వేల మంది సభ్యత్వాలు తీసుకున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 13 లక్షల కోట్ల అప్పులు మిగిల్చినప్పటికీ సీఎం నారా చంద్రబాబునాయుడు ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుతూనే మరొకవైపు ప్రతినెలా ఒకటోతేదీనే లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. పింఛన్ల పంపిణీలో కార్పొరేటర్ పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, పట్నాల ధర్మరాజు, సిరిపురపు సురేష్, మేకా కాసుగోపాల్, అవినాష్, పైడిరాజు, గంధ్రెడ్డి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. కాగా గంటా శ్రీనివాసరావు చిట్టివలస గ్రామ సచివాలయ పరిధిలో పలువురికి పింఛన్ల పంపిణీ చేశారు.

రేషన్ బియ్యం పక్కదారి!

» అడుగడుగునా అక్రమాలు

చోటుచేసుకుంటున్నాయని ఆరోపణలు


విజిలెన్స్ తనిఖీలో స్వాధీనమైన లేబుళ్లు లేని బియ్యం బస్తాలు (ఫైల్ ఫొటో)

పెందుర్తి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రజా పంపిణీ వ్యవస్థ పట్టు తప్పుతోంది. పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. భారత ఆహార సంస్థ గోదాం నుంచి పౌరసరఫరాల శాఖ గోదాము చేరే వరకు అడుగడుగునా అక్రమాలే. తూకంలో తేడాలు, చేతివాటం, అక్రమ నిల్వలతో బియ్యం మాయమవుతున్నాయి. పెందుర్తి మండలంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పీడీఎస్ బియ్యం తీసుకోని తెల్ల రేషన్ కార్డుదారులు అధిక సంఖ్యలో ఉన్నారు. కార్డుదారులు తీసుకోని బియ్యాన్ని అక్రమ పద్ధతిలో మాయం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. లబ్ధిదారులకు పంపిణీ చేసే వాహనం నుంచే బియ్యాన్ని దళారీలు కొనుగోలు చేస్తున్నా నిరోధించే చర్యలు లేవు. ఇలా అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని నల్లబజార్‌కు తరలించి కొందరు అక్రమార్జనకు పాల్పడుతున్నారు. పౌరసరఫరాల గోదాములు అక్రమ రవాణాకు అడ్డాగా మారాయన్న ఆరోపణలు ఉన్నాయి.

గతంలో పెందుర్తి మండలం లక్ష్మీపురంలో గల ఎఫ్‌సీఐ గోదాముకు లారీల కేటాయింపు ముసుగులో కొందరు బియ్యం అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్న విషయం పౌరసరఫరాల అధికారుల తనిఖీల్లో బహిర్గతమైంది. ఎఫ్‌సీఐ నుంచి పీడీఎస్ బియ్యం లారీల్లోకి చేరిన అనంతరం సీల్ వేస్తారు. మళ్లీ సరుకును పౌరసరఫరాల కేంద్రం వద్ద సీల్ పరిశీలించి దిగుమతి చేస్తారు. ఇక్కడే అక్రమాల దొంతర జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. బియ్యం బస్తాలకు కన్నంపెట్టి అక్రమమార్గంలో తస్కరిస్తున్నారు. సిబ్బందిని మచ్చిక చేసుకుని బియ్యం బస్తాల స్థానంలో గోనె సంచులను లెక్కకట్టి చూపి కనికట్టు చేస్తున్నారు. ఇలా ఎఫ్‌సీఐ నుంచి పౌరసరఫరాల గోదాం ద్వారా కార్డుదారులకు చేరుకునే వరకు అన్నీ మతలబులే!

బియ్యం పాలిష్ చేసి..

నరవ, పెందుర్తిలో రెండు చోట్ల ఓ ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 3,200 కేజీల పీడీఎస్ బియ్యాన్ని ఇటీవల పెందుర్తి పోలీసులు పట్టుకున్నారు. గ్రామాల్లో రేషన్ లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని దళారీల ద్వారా కొనుగోలు చేసి నిల్వ చేస్తున్నారు. నిల్వ చేసిన బియ్యాన్ని అక్రమార్కులు నల్లబజార్‌లో కేజీ రూ.25 వంతున విక్రయిస్తున్నారు. వాటిని మిల్లర్లు పాలిష్ చేసి ఆకర్షణీయమైన సంచుల్లో ప్యాకింగ్ చేస్తున్నారు పాలిష్ చేసిన పీడీఎస్ బియ్యానికి ఏదో ఒక బ్రాండ్ పేరు చెప్పి విక్రయిస్తున్నారు. లోగుట్టు తెలిసిన అధికారులు మొక్కుబడి దాడులతో సరిపెట్టడంతో బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. బియ్యం బస్తాలపై ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ నెంబరు, ఎమ్ఆర్‌పీ ధర ప్యాకింగ్ తేదీ వివరాలతో కూడిన లేబుళ్లు ముద్రించకుండా ఆహార భద్రత, తూనికలు కొలతల చట్టం నిబంధనలకు విరుద్ధంగా బియ్యం విక్రయదారులు అధిక ధరలకు ప్రజలకు అంటగడుతున్నారు. నిరుడు వేపగుంటలో ఓ రైస్‌షాప్‌పై విజిలెన్స్ అధికారులు దాడి చేసి 400 బస్తాల బియ్యాన్ని పట్టుకున్నారు. బియ్యం విక్రయాలపై సరైన నిఘా లేక అక్రమాలు కొనసాగుతున్నాయని రుజువవుతుంది.

గత ఏడాది రూ.185.21 కోట్లతో నగరాభివృద్ధి

» మేయర్ గొలగాని హరివెంకటకుమారి


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ హరివెంకటకుమారి

విశాఖపట్నం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధిలో గత ఏడాది రూ.185.21 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టినట్టు మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. జీవీఎంసీ వార్షిక ప్రగతిని మంగళవారం ఆమె వివరించారు. ఏడాదిలో రూ.185.21 కోట్ల అంచనా వ్యయంతో 813 పనులు ప్రారంభించగా, రూ.18.19 కోట్లు విలువైన 197 పనులను పూర్తిచేశామన్నారు. రూ.131.84 కోట్ల అంచనాతో 22 ప్రధానరహదారుల నిర్మాణానికి టెండర్లు పిలవగా 13 పూర్తయ్యాయన్నారు. 69 రోడ్లపై 2,771 పాట్‌హోల్స్‌ను రూ.5.28 కోట్లతో మరమ్మతులు చేశామన్నారు. రూ.36.33 కోట్లతో ఐదు స్టేడియంలు, రూ.10.53 కోట్లతో శ్మశానవాటికల మరమ్మతులు, రూ.136.54 కోట్లతో నీటిసరఫరా విభాగంలో పనులు జరుగుతున్నాయన్నారు. ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల్లో ఏడీబీ నుంచి రూ.447.62 కోట్లతో నిరంతర నీటిసరఫరా పథకం పనులు 71 శాతం పూర్తిచేశామన్నారు.

అమృత్ పథకం కింద రూ.356.42 కోట్లతో 27 ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 1,16,400 వీధికుక్కలకు స్టెరిలైజ్ చేశామని, మరో 12,363 కుక్కలకు చేయాల్సి ఉందన్నారు. దోమల నియంత్రణకు డ్రై డే, ఫాగింగ్ చేపడుతున్నామన్నారు. టిడ్కోలో 24,192 లబ్ధిదారులను ఎంపిక చేశామని, 2,496 ఇళ్ల నిర్మాణం పూర్తికాగా, 1940 మందికి అప్పగించామన్నారు. 15 మాస్టర్‌ప్లాన్‌రోడ్ల నిర్మాణం జరుగుతోందని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రూ.470 కోట్ల ఆస్తిపన్ను లక్ష్యం పెట్టుకుని రూ.283.59 కోట్లు వసూలు చేశామన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 5,025 ఫిర్యాదులందగా 4,482 పరిష్కరించామన్నారు. 2025లో సమ్మర్‌క్యాంప్ నిర్వహిస్తామన్నారు. పారిశుధ్య నిర్వహణ, పీఎం స్వనిధి పురస్కారం, పర్యావరణ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో ఉత్తమ నగరంగా అవార్డులు లభించాయన్నారు. కొత్త సంవత్సరంలో మరింత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. సమావేశంలో కమిషనర్ పి.సంపత్‌కుమార్, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కటుమూరి సతీష్ పాల్గొన్నారు.


ప్రధాన కూడళ్లలో నిఘా నేత్రాలు

» నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించేవారిని గుర్తించేందుకు ఏర్పాటు

» త్వరలో శివారు ప్రాంతాల్లోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామంటున్న ట్రాఫిక్ పోలీస్ అధికారులు


పెదగంట్యాడ కూడలిలో సీసీ కెమెరాలు


ఫైర్ స్టేషన్ జంక్షన్‌లో..


సిద్దేశ్వరం రోడ్డులో..

పెదగంట్యాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): పెదగంట్యాడ ప్రాంతంలోని ప్రధాన కూడళ్లు, రోడ్లు నిఘా వలయంలో ఉన్నాయి. ప్రతి ప్రాంతాన్ని క్షుణ్ణంగా, నిశితంగా పరిశీలించేందుకు సామర్థ్యం కలిగిన సీసీ కెమెరాలను అమర్చారు. గతంలో పెదగంట్యాడ ప్రధాన జంక్షన్‌లో మాత్రమే సీసీ కెమెరాలు ఉండేవి. దశలవారీగా వీటిని అన్ని ప్రధాన కూడళ్లకు, రహదారులకు విస్తరించారు.

పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్‌లో నాలుగు వైపులా, పెదగంట్యాడ పారిశ్రామికవాడ రోడ్డులో, సిద్దేశ్వరం రహదారిలో, బాలచెరువు రోడ్డులో, నెల్లిముక్కు ప్రధాన జంక్షన్‌లో, బీసీ రోడ్డులోని మహాత్మాగాంధీ కూడలిలో అన్ని వైపులా, గంగవరం పోర్టు రోడ్డులో నిఘా నేత్రాలను ఏర్పాటు చేశారు. గతంలో ఏదో ఒక ప్రాంతానికి పరిమితమైన ఈ నిఘా వ్యవస్థ ఇప్పుడు అన్ని ప్రాంతాలకు విస్తరించింది. ఇవి నేర నియంత్రణకే కాకుండా, నేరస్థులను పట్టుకునేందుకు కూడా దోహదపడతాయని ట్రాఫిక్ పోలీస్ అధికారులు చెబుతున్నారు.

అలాగే జంక్షన్‌లలో ట్రాఫిక్ పరిస్థితిని గుర్తించేందుకు, ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించే వారి వాహనాలను గుర్తించేందుకు, రెడ్ సిగ్నల్ జంప్ చేసేవారిని గుర్తించేందుకు ఇవి ఉపయోగపడతాయని ట్రాఫిక్ పోలీసులు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో సంచరించేవారు, రాత్రివేళల్లో పారిశ్రామిక వాడకు రాకపోకలు సాగించే వాహనాలను వీటి ద్వారా గుర్తించగలుగుతామన్నారు. కాగా సీసీ కెమెరాల వ్యవస్థను త్వరలో శివారు ప్రాంతాలకు కూడా విస్తరించే ప్రతిపాదన ఉన్నట్టు ట్రాఫిక్ పోలీస్ అధికారులు వెల్లడించారు.


సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరు

సీపీఐ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కె.సత్యనారాయణ

పెదగంట్యాడ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రజల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరు సాగిస్తుందని పార్టీ గాజువాక నియోజకవర్గ కార్యదర్శి కె.సత్యనారాయణ అన్నారు. సీపీఐ శతవార్షికోత్సవాలను మంగళవారం గంగవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల హక్కుల సాధన కోసం సీపీఐ అగ్ర భాగాన నిలుస్తుందన్నారు. అధికారంలో ఉన్నా, లేకున్నా సీపీఐ ఎప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.అచ్యుతరావు, సీపీఐ నాయకులు పల్లేటి పోలయ్య, వైనం దన్న, పోతన్న, కె.మాధవరావు, పి సోమేష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత గంగవరం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎరిపిల్లి దానయ్యమ్మ సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే జాలారి పల్లిపాలెంలో కె.పోతయ్య సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు.

పాఠశాలలో ఉపాధ్యాయుల క్రైస్తవ మత ప్రచారం

ఆనందపురం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులే క్రైస్తవ మత బోధన చేయడం కలకలం రేపింది. మండలంలోని భీమన్నదొరపాలెం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులంతా క్రైస్తవులు. వీరంతా క్రిస్మస్ ముందునుంచీ పిల్లలతో బైబిల్ సూక్తులు చదివించి హిందూమతానికి వ్యతిరేకంగా విస్తృత ప్రచారం చేశారు. అంతేకాదు ఏసు ఒక్కడే దేవుడని చెప్పడంతో పాటు వారితో ఏసు గీతాలు పాడించడం, నాటకాలు వేయించి, వారి తల్లిదండ్రులను క్రైస్తవ మతంలో చేరాలని ఒత్తిడి తేవాలని సూచించారు. ఈ క్రమంలో చిన్నారులు తల్లిదండ్రులకు చెప్పడంతో గ్రామంలో ఈ విషయం చర్చనీయంగా మారింది. దీంతో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ సభ్యులు పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడంపై ఉపాధ్యాయులను నిలదీశారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

కల్యాణ వెంకన్న ఆలయంలో ధనుర్మాస పూజలు

అగనంపూడి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 79 వార్డు పరిధి శాంతినగర్‌లో గల శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపారు. అలాగే 16వ పాశురం చదివి వినిపించి విశిష్టతను వివరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ధర్మకర్త ఈకే. చారి, ప్రతినిధులు సాహిబ్‌నాయుడు, గొల్లవిల్లి వెంకటరావు, ఉమామహేశ్వరరావు, కృష్ణారావు, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.


రహదారిపై వృథాగా పారుతున్న తాగునీరు

మరమ్మతులకు గురైన పైపు లైన్

రెండు రోజుల పాటు తాగునీటి సరఫరాకు అంతరాయం

అగనంపూడి, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 85వ వార్డు పరిధి అగనంపూడి షిర్డీసాయి బాబా ఆలయం వద్ద గల 60ఎంఎం ప్రధాన పైపు లైన్ మంగళవారం మరమ్మతులకు గురైంది. పైపులైన్ ఒత్తిడికి గురవ్వడంతో ఒక్కసారిగా అండర్ గ్రౌండ్‌లో ఉన్న పైప్ లైన్ పగిలిపోయింది. దీంతో పెద్దఎత్తున నీరు బయటకు ప్రవహించింది. సుమారు రెండు గంటల పాటు జాతీయ రహదారి మీదుగా నీరు పారింది. ఈ విషయం తెలుసుకున్న జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగం అధికారులు వాల్వ్‌లకు మూసివేశారు. ఈ కారణం నీటి సరఫరా నిలిచిపోవడంతో 77, 79, 85, 85, 88 వార్డుల్లోని ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు.

మరమ్మతులకు చర్యలు

పగిలిపోయిన ప్రధాన పైపు లైన్‌ను జీవీఎంసీ తాగునీటి సరఫరా అధికారులు పరిశీలించారు. మరమ్మతు పనులు చేపట్టేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. అండర్ గ్రౌండ్‌లో ఉన్న పైప్‌లైన్ ఓపెన్ చేసేందుకు రోడ్డును తవ్వాల్సి ఉందని, ఈ పనులు పూర్తి చేసేందుకు రెండు రోజుల సమయం పడుతుందన్నారు. ఈ పనులు పూర్తయ్యేంత వరకు నీటి సరఫరా జరగదని, ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తించి తమకు సహకరించవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

అప్పన్న ఆలయంలో పగల్‌పత్తు ఉత్సవాలు ప్రారంభం


బేడా మండపంలో తిరువీధి నిర్వహిస్తున్న దృశ్యం

సింహాచలం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహ స్వామి సన్నిధిలో పగల్ పత్తు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని బంగారు తొళ్లక్కంలో అధిష్టింపజేశారు. అనంతరం బేడామండప తిరువీధి జరిపారు. అష్టదిక్పాలకులకు ప్రత్యేక పూజలు చేసి నీరాజనాలు సమర్పించారు. మంగళవారం గోదాదేవికి భక్తి ప్రపత్తులతో నీరాజనాలు అర్పించారు. తిరుప్పావైలోని నాయగనాయ(15వ) పాశురాన్ని విన్నపాలు చేశారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి ఉత్సవాన్ని విజయవంతం చేసేలా ఏర్పాట్లు చేయాలని ఈవో వేంద్ర త్రినాథరావు అధికారులను ఆదేశించారు. ఈవో వెంట ప్రధానార్చకులు ఐవీ రమణాచార్యులు, శ్రీనివాసరాజు, రాంబాబు, పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న అమర్‌నాథ్

కూటమి ప్రభుత్వానిది వంచన

పార్టీలు నమ్మించి మోసం చేశాయి

మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

మద్దిలపాలెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): కూటమి పార్టీలు సూపర్ సిక్స్ అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేశాయని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ విమర్శించారు. మంగళవారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు ఆరు నెలల పాలనంతా వంచన, మోసమన్నారు. ఆరు నెలల్లోనే జగన్ పాలన, కూటమి ప్రభుత్వం పాలన ఏ విధంగా ఉందో ప్రజలు గమనించారన్నారు. హామీలు అమలులోనే కాకుండా శాంతిభద్రతల్లోనూ చంద్రబాబు పట్టుకోల్పోయారని విమర్శించారు. ప్రజా సమస్యలపై రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. త్వరలో జగన్ జిల్లాల వారీగా పర్యటిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు రవిరెడ్డి, మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

సింధియా, డిసెంబర్ 31, (ఆంధ్రజ్యోతి): హిందుస్థాన్ షిప్‌యార్డ్ వైస్సార్ టీయూసీ యూనియన్ కార్యాలయంలో మంగళవారం సూపర్‌వైజర్ నూకరాజు ఆధ్వర్యంలో మంగళవారం సీనియర్ నాయకులు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం అందరికీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, రమణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి వేయి లడ్డూల నివేదన


వేంకటేశ్వరస్వామికి నివేదించిన లడ్డూలు

ఎంవీపీ కాలనీ, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ ఆరో సెక్టరులోని వేంకటేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెయ్యి లడ్డూలను శ్రీవారికి నివేదన చేసిన అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ కార్యదర్శి ప్రసాదరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సినిమా గైడ్

- **బచ్చలమల్లి :** సంగం, రమాదేవి, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య-2 (గాజువాక), తాతా (తగరపువలస)
- **విడుదల-2 :** శ్రీకన్య, వెంకటేశ్వర, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), మినీమోహిని(గాజువాక), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **యుఐ :** శారద, శ్రీనరసింహ (గోపాలపట్నం), హెవెన్ (గాజువాక)
- **ముఫాసా:** జగదాంబ, శ్రీరామ, శ్రీవెంకటేశ్వర, కామేశ్వరి, గోకుల్, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), శ్రీకన్య, మోహిని (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), నటరాజ్-2 (పెందుర్తి), గణేష్ (తగరపువలస)
- **పుష్ప-2 :** మెలోడి, శరత్, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 32, టమాటా 20, వంకాయలు (తెలుపు)30, వంకాయలు (నలుపు) 50, బెండకాయలు 34, పచ్చిమిర్చి 40, కాకరకాయలు 40, బీరకాయలు 52, ఆనపకాయ 20, కాలీఫ్లవర్ 14, క్యాబేజి 20, క్యారెట్ 40 దొండకాయలు 50, బంగాళ దుంపలు 26, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 100, అల్లం (పాతది)50, బరబాటి 42, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 65, గోరుచిక్కుడు 30 దోస కాయలు 28, వెల్లుల్లి (పెద్దవి) 270, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 50, పొటల్స్ 60, కీరదోస 30, కాప్సికమ్ 50, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 44, చిలగడదుంపలు 36, కంద 60, దేముడు చిక్కుడు 40, కొండఉసిరి 60, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 28, మామిడి అల్లం 64, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	570
విజయనగరం	574
శ్రీకాకుళం	575

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	95
ఫారం ధర	115
విత్ స్కిన్	200
స్కిన్‌లెస్	210



పోటీలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన పల్లా శ్రీనివాసరావు, తదితరులు

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

ఆటోనగర్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): నేటి యువత క్రీడలు పట్ల ఆసక్తి కనబరిస్తే ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. 70 వార్డు పరిధి ఆటోనగర్ కుంచుమాంబ కాలనీలో ఈ నెల 7న జరగనున్న మణి యాదవ్ విండ్‌బాల్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు జరుగుతాయని, ఆసక్తి గల జట్లు ముందుగా నిర్వాహకుల వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బి.జగన్, టీడీపీ వార్డు ఇన్‌చార్జి చట్టి గోపి, అధ్యక్షుడు కేవీఎస్ శంకరరావు, నాయకులు పాల రమణ, ప్రసాదుల శ్రీనివాసరావు, న్యాయవాది వెన్నెల ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు, పింఛన్ల పంపిణీ



లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న నల్లూరు సూర్యనారాయణ, తదితరులు

కూర్మన్నపాలెం, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని టీడీపీ 86వ వార్డు ఇన్‌చార్జి నల్లూరు సూర్యనారాయణ కోరారు. వార్డు పరిధిలోని వుడా నగర్‌లో మంగళవారం ఆయన టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెస్తే ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రూ.100 టీడీపీ సభ్యత్వ నమోదుతో కార్యకర్తతో పాటు వారి కుటుంబానికి భరోసా, భద్రత, లభిస్తుందని పేర్కొన్నారు. పరదాల నాయకులు పోయి ప్రజా నాయకులు రావడం వల్లే ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేపట్టామన్నారు. కార్యక్రమంలో నాయకులు వి.శ్రీనివాస్, నాగార్జున, వెంకటసుబ్బయ్య, లోవ రాజు, అప్పారావు, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

దారి దోపిడీకి పాల్పడిన ఆరుగురి అరెస్టు

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): చెడు అలవాట్లకు బానిసై, సులభంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో ఓ వ్యక్తిని బెదిరించి దారి దోపిడీకి పాల్పడిన ఆరుగురు వ్యక్తులను స్టీల్‌ప్లాంట్ క్రైమ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. డిసెంబరు 27వ తేదీ రాత్రి వడ్లపూడి ప్రాంతానికి చెందిన కర్రి మహేశ్ అనే వ్యక్తి స్టీల్‌ప్లాంట్ నుంచి కూర్మన్నపాలెం వైపు వెళుతూ మార్గమధ్యలో కాలకృత్యాల కోసం వాహనాన్ని ఆపారు. అదే సమయంలో ఆరుగురు వ్యక్తులు మహేశ్ మెడపై కత్తి పెట్టి బెదిరించి సమీపంలోని తుప్పల్లోకి లాక్కెళ్లి భౌతికంగా దాడి చేశారు. మహేశ్ వద్దనున్న ఓ బంగారు చైను, రూ.7,500ను ఎత్తుకుపోయారు. దీనిపై ఫిర్యాదు అందుకున్న క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న వస్తువులు


నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డీసీపీ లతామాధురి, సౌత్ క్రైమ్ సీఐ కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. విచారణ చేపట్టిన వారు అగనంపూడి ప్రాంతానికి చెందిన ముద్ద అజయ్ (21), గేదెల చేతన్ (20), నంబారు అజయ్ (19), పల్లి రాజు (19), ఉసిరికి వాసుదేవరావు (19)లు దారి దోపిడీకి పాల్పడినట్టు గుర్తించి అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి బంగారు చైన్, ఓ కత్తి, మొబైల్ ఫోన్, రూ.ఐదు వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

ఉక్కు పోరాట కమిటీ రిలే నిరాహార దీక్షల కార్యాచరణ

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షల్లో పాల్గొనే యూనియన్ల జాబితాను ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు మంగళవారం ప్రకటించారు. ఈ క్రమంలో జనవరి 1,4,8,11,18,22,27 తేదీల్లో ఇంటక్, 2, 6,9,14,20,23,30 తేదీల్లో సీఐటీయూ, 3,7,10,16,21,25,28,31 తేదీల్లో ఏఐటీయూసీ, ఐదున కాంట్రాక్టు కార్మికులు (వైఎస్సార్‌టీయూసీ), 12న ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్, 13, 29న యూజ్, డీఐటీయూ, జెఎంఎస్, వీఎస్ఎంఎస్, వీఎస్ఈయూ, వీఎస్‌పీయూఈ, 15న ఓబీసీ అసోసియేషన్, 16న డీఎస్ఈయూ, టీఎన్‌టీయూసీ, 19న కాంట్రాక్టు కార్మికులు (హెచ్ఎంఎస్), 26న కాంట్రాక్టు కార్మికులు (ఏఐటీయూసీ) దీక్షా శిబిరంలో కూర్చుంటారు.

వేతనాల కోసం ఉక్కు ఉద్యోగుల పోరుబాట

ఉక్కుటౌన్‌షిప్, డిసెంబరు 31 (ఆంధ్రజ్యోతి): ఉక్కు ఉద్యోగులు వేతనాల కోసం, ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలన్న డిమాండ్‌తో పోరుబాట పడుతున్నారు. వేతనాలను సకాలంలో ఇవ్వాలంటూ వివిధ రూపాల్లో పోరాటాలకు సిద్ధమవుతున్నారు. ప్లాంట్ ఇంటక్ కార్యాలయంలో మంగళవారం జరిగిన పోరాట కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా జనవరి నాలుగున చలో కలెక్టరేట్ (కూర్మన్నపాలెం జంక్షన్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు), ఐదున అన్ని నిర్వాసిత కాలనీల్లో పాదయాత్రలు, ఆరున 48 గంటల పాటు నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు నాయకులు పేర్కొన్నారు. పోరాటాలను ఉధృతం చేసేందుకు అన్ని వర్గాల వారు సహకారాన్ని అందించాలని కోరారు. సమావేశంలో నాయకులు నీరుకొండ రామచంద్రరావు, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, అయోధ్యరామ్, కేఎస్ఎన్ రావు, బొడ్డు పైడిరాజు, యు.రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.



గ్రాండ్ వెల్కమ్

నగరంలో మిన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

న్యూ ఇయర్ సంబరాల్లో నగరవాసులు మునిగితేలారు. హోటల్స్, రిసార్ట్స్, క్లబ్బుల్లో అర్ధరాత్రి కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బీచ్‌రోడ్డుకు జనం పోటెత్తారు. తీరంలో యువత, ఉద్యోగులు, వ్యాపారులు ఎంజాయ్ చేశారు. ఈ సందర్భంగా స్పెషల్ మ్యూజిక్‌షో, డీజే, డ్రాన్స్ ప్రోగ్రామ్స్‌తో పాటు బాణసంచా కాల్పులతో సంబరాలను అంబరాన్ని తాకేలా జరుపుకున్నారు. - విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి


2025 అంకెలతో తీరంలో యువతుల సంబరాలు


వేడుకల్లో భాగంగా సెల్ఫీ తీసుకుంటున్న యువతులు


బీచ్‌రోడ్డులో నూతన సంవత్సర వేడుకల్లో నృత్యం చేస్తున్న యువతీ యువకులు


అబ్బురపరిచిన రోబో డ్యాన్స్



వినూత్నంగా వేడుకలను జరుపుకుంటున్న యువత



పూల బొకేలను కొనుగోలు చేస్తున్న వినియోగదారులు




















విశాఖ జోరు

... 7వ పేజీ తరువాయి

స్థాయిలో ఉంటుందని చెబుతున్నారు. విశాఖ ఉక్కుకు మళ్లీ మంచి రోజులు వస్తాయి.

పర్యాటకానికి వంతెనలు

పర్యాటక రంగాన్ని ఉరకలెత్తించడానికి కైలాసగిరిపై వీఎంఆర్‌డీఏ గ్లాస్ బ్రిడ్జి నిర్మిస్తోంది. అలాగే ఆర్‌కే బీచ్‌లో విఫలమైన ఫ్లోటింగ్ బ్రిడ్జిని రుషికొండ బీచ్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఆర్‌కే బీచ్ రోడ్డులోని నేవల్ మ్యూజియం కాంప్లెక్స్‌లో అదనంగా యుహెచ్-3 హెచ్ హెలికాప్టర్ చేరనుంది. 2025లో మొదట విశాఖ ప్రజలకు అందుబాటులోకి వచ్చేది ఇదే అవుతుంది. వీఎంఆర్‌డీఏ సిరిపురం జంక్షన్‌లో రూ.100 కోట్లతో నిర్మించిన మల్టీ లెవెల్ కారు పార్కింగ్ భవనం కూడా కొద్దిరోజుల్లో ప్రారంభం కానుంది. ఇందులో ఐటీ కంపెనీలు రానున్నాయి. నగరంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే ట్రాఫిక్ సిగ్నళ్లు కూడా 2025లోనే పనిచేయనున్నాయి.

మెడికల్ టెక్నాలజీ యూనివర్సిటీ

ఏపీ మెడ్‌టెక్ జోన్‌లో మెడికల్ టెక్నాలజీ యూనివర్సిటీ ఏర్పాటుకానుంది. అందులో మెడికల్ టెక్నాలజీతో కూడిన ఎంబీఏ, ఎంటెక్, పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు వస్తాయి. విశాఖను ఇది వైద్య రంగంలో మరో మెట్టు పైకి తీసుకువెళుతుంది.

రైల్వే జోనల్ కార్యాలయం

ఎప్పటి నుంచో ఊరిస్తున్న దక్షిణ కోస్తా రైల్వే జోనల్ కార్యాలయం నిర్మాణానికి అతి త్వరలో శంకుస్థాపన జరగనుంది. వీలైతే ఈ భవనం నిర్మిస్తూనే కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. మెట్రో రైలు ప్రాజెక్టు మొదటి దశ డీపీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. రూ.14 వేల కోట్ల వ్యయం అయ్యే ఈ ప్రాజెక్టుకు కేంద్రం సాయం చేస్తే ఆ పనులు కూడా ప్రారంభమవుతాయి.


అందుబాటులోకి రుషికొండ భవనం

రుషికొండలో రూ.500 కోట్లతో నిర్మించిన పర్యాటక భవనం ఖాళీగా ఉంది. దానిని ఎక్కువ కాలం అలా ఉంచకుండా సరైన వాటికి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అన్నీ పక్కాగా కుదిరితే అందులో కొత్త కార్యాలయాలు ఏర్పాటయ్యే అవకాశం ఉంది.

రూ.30 కోట్లతో ఎస్‌టీపీఐ ఇంకుబేషన్ సెంటర్

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఆ హబ్ సమీపాన ఎకరా స్థలంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీపీఐ) రూ.30 కోట్లతో ఇంకుబేషన్ సెంటర్ నిర్మాణానికి వారం రోజుల క్రితమే శంకుస్థాపన చేసింది. దీనిని ఏడాదిలోగా పూర్తిచేస్తామని ప్రకటించింది. దీని ద్వారా విశాఖ యువతకు కొత్త టెక్నాలజీలలో శిక్షణ లభించనుంది.





జిల్లా అభివృద్ధి వేగవంతం

... 7వ పేజీ తరువాయి

దృష్టిసారించామన్నారు.

పుష్పగుచ్ఛాలు, పండ్లు తేవొద్దు

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను కలెక్టర్ తెలియజేశారు. వేడుకల్లో భాగంగా తనను కలిసేందుకు వచ్చేవారు పుష్పగుచ్ఛాలు, పండ్లు, కేకులు, స్వీట్లు తీసుకురావద్దని సూచించారు. ఒకవేళ ఎవరైనా ఇవ్వాలనుకుంటే పేద విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలను స్వచ్ఛంద సంస్థలకు అందించాలన్నారు.

సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం

... 7వ పేజీ తరువాయి


సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను వాడుతూ పట్టుబడితే మొదటిసారి రూ.2,500, రెండోసారి అయితే రూ.ఐదు వేల జరిమానా విధిస్తామన్నారు. మూడోసారి పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదుచేసే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. అదే దుకాణాలు, వ్యాపార సంస్థలు సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను వాడుతూ పట్టుబడితే మొదటిసారి రూ.25 వేలు, రెండోసారి రూ.40 వేలు జరిమానా విధిస్తామన్నారు. మూడోసారి పట్టుబడితే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి కుటుంబంలో ఎవరికీ లైసెన్స్ ఇవ్వకుండా నిషేధం విధిస్తామన్నారు. ప్రతి సచివాలయంలో శానిటేషన్ సెక్రటరీ అధ్యక్షతన ప్లానింగ్ సెక్రటరీ, మహిళా పోలీస్‌తో కూడిన కమిటీ, ఆ పరిధిలోని రీసోర్స్‌పర్సన్లు ఇంటింటికీ వెళ్లి సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలు, ప్రత్యామ్నాయాలను వివరిస్తారన్నారు. పదిహేను రోజుల తర్వాత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడితే వినియోగదారులకు కూడా జరిమానా విధిస్తామన్నారు. ప్రతి వెండింగ్ జోన్‌లోనూ బయోడీగ్రేడబుల్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. 2025లో జీవీఎంసీని సింగిల్‌యూజ్డ్ ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మేయర్, కార్పొరేటర్లతో కలిసిపనిచేస్తానన్నారు.

ఏయూ వీసీ ఎంపికకు కసరత్తు

... 7వ పేజీ తరువాయి

సభ్యులకుగాను వీసీ పోస్టు కోసం దరఖాస్తు చేసిన ఇన్‌చార్జి వీసీ, రిజిస్ట్రార్, రెక్టార్‌లు సమావేశానికి దూరంగా ఉన్నారు. మిగిలిన సభ్యులు, ఎక్స్ అఫీషియో సభ్యులు (వర్చువల్‌గా కొందరు)లో పాల్గొని ఈసీ నామినీ పేరును ఖరారు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం, యూజీసీ నామినీల పేర్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈసీ కూడా నామినీని ఖరారు చేయడంతో వీసీ ఎంపిక ప్రక్రియ మొదలుకానున్నది. సెర్చ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించి ముగ్గురిని ఎంపిక చేస్తుంది. అందులో ఒకరిని వీసీగా గవర్నర్ ఫైనల్ చేస్తారు. ప్రభుత్వమే ఈ పేరును ఖరారు చేసి పంపించే అవకాశం ఉంది. వీలైనంత వేగంగా వీసీ ఎంపికను పూర్తి చేయాలనే యోచనలో ఉన్నత విద్యా శాఖ సెర్చ్ కమిటీ ఏర్పాటును ప్రారంభించిందని చెబుతున్నారు.వీసీగా ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాలి.







పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి